



# శివసూర్య

SHIVA SURYA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

RNI APTEL : 2023/88704








కర్నూలు సంపుటి : 04, సంచిక : 16 ఛీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/ శనివారం - 26 - సెప్టెంబర్ - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## యూపీఐ లావాదేవీలపై చార్జీలు.. వినియోగదారులకు భారం లేదన్న నిర్మలా సీతారామన్




ఎండీఆర్ చార్జీలపై వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్న నిర్మల

ఈ చార్జీలు కేవలం వ్యాపారులకు మాత్రమే పరిమితమని స్పష్టీకరణ

నిబంధనలపై అవగాహన లోపం వల్లే అపోహలు వ్యాపిస్తున్నాయని వ్యాఖ్య

## అమెరికాతో చర్చలకు ఇరాన్ 7 రోజుల ఫార్ములా




అమెరికాతో చర్చలకు ఇరాన్ నుంచి కొత్త ప్రతిపాదన

ఏడు రోజుల్లో చర్చలు పునఃప్రారంభించాలని ఫార్ములా

హర్మూజ్ జలసంధిని తెరిచేందుకు సిద్ధమని వెల్లడి

మధ్యవర్తుల ద్వారా అమెరికాకు చేరిన ప్రతిపాదన

ఇరాన్ అణుకార్యక్రమంపై ఇంకా కొనసాగుతున్న ప్రతిష్టంభన




## వంశధార, నాగావళికి పోటెత్తిన వరద.. మొదటి ప్రమాద హెచ్చరికలు జారీ

- భారీ వర్షాలతో వంశధార, నాగావళి నదులకు వరద ఉధృతి
- గొట్టా బ్యారేజ్ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- నారాయణపురం ఆనకట్ట వద్ద కూడా మొదటి ప్రమాద హెచ్చరిక
- నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన
- నదుల్లోకి ఈత, చేపల వేటకు వెళ్లొద్దని విపత్తుల సంస్థ హెచ్చరిక

## నవంబర్ 1 నుంచి ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు..

37 లక్షల టన్నుల సేకరణ లక్ష్యం: నాదెండ్ల మనోహర్




- విజయవాడలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో వర్క్‌షాప్
- రాష్ట్ర వ్యాప్తంగా 2,619 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్న నాదెండ్ల
- ధాన్యం తరలించేందుకు 31 వేల వాహనాలను అందుబాటులో ఉంచనున్నట్టు వెల్లడి

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ ధాన్యం సేకరణ

# కాకినాడ, నెల్లూరులలో ఇండస్ట్రియల్ పార్కులు, రిఫైనరీలు స్థాపించాలి

### అహ్మదాబాద్ పర్యటనలో పారిశ్రామిక దిగ్గజాలతో మంత్రి లోకేశ్ వరుస సమావేశాలు

- ★ టోరెంట్, వెల్స్‌పన్, ఆస్ట్రల్.. అహ్మదాబాద్‌లో రెండో రోజు కూడా నారా లోకేశ్ బిజీబిజీ
- ★ క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం ఏపీని ఎంచుకోవాలని టోరెంట్ గ్రూప్‌కు పిలుపు
- ★ విశాఖలో టైర్ల తయారీ, డేటా సెంటర్ల ఏర్పాటుపై పలు సంస్థలతో కీలక చర్చలు
- ★ లోకేశ్ ప్రతిపాదనలను పరిశీలిస్తామని సానుకూలంగా స్పందించిన కంపెనీలు



అమరావతి: ఏపీకి పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ విస్తృత పర్యటనలు కొనసాగిస్తున్నారు. గుజరాత్ లోని అహ్మదాబాద్ టూర్‌లో భాగంగా రెండో రోజైన శుక్రవారం ఆయన పలు పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడమే ధ్యేయంగా ఏడు ప్రముఖ సంస్థల అధిపతులు, ప్రతినిధులతో చర్చలు జరిపారు. క్లీన్ ఎనర్జీ, ఫార్మా, టెక్స్‌టైల్స్, మౌలిక సదుపాయాలు, డేటా సెంటర్లు, తయారీ వంటి కీలక రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను వారికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు, మిగతా 2 లో




## గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ మహాగణపతి... ప్రశాంతంగా ముగిసిన నిమజ్జనం

హుస్సేన్‌సాగర్‌లో ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం పూర్తి

69 అడుగుల పంచముఖ గణపతిగా దర్శనమిచ్చిన విగ్రహం

క్రేన్ నంబర్ 4 వద్ద మధ్యాహ్నం 2.15 గంటలకు నిమజ్జనం

# దీన్‌దయాళ్ ఆలోచనలే వికసిత్ భారత్‌కు దిక్సూచి: ప్రధాని మోదీ

### దీన్‌దయాళ్ జయంతి సందర్భంగా మోదీ నివాళి

- వ్యక్తి ప్రగతి సమాజ హితంతో ముడిపడి ఉండాలన్నదే దీన్‌దయాళ్ సిద్ధాంతమని వెల్లడి
- అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలనేదే అంత్యోదయ లక్ష్యమని వ్యాఖ్య



ఢిల్లీ: స్వదేశీ భావజాలంతో దేశాభివృద్ధికి ప్రత్యేక దృక్పథాన్ని అందించిన మహనీయుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అని ప్రధాని మోదీ కొనియాడారు. మిగతా 2 లో

## ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు.. ఫారం 7 అంటే ఏమిటి?.. ఎప్పుడు వాడాలి?

### చనిపోయిన, చిరునామా మారిన వారి పేర్లను తీసివేయడానికి ఇది ఉపయోగం

అదే నియోజకవర్గంలోని ఏ ఓటరైనా ఫారం 7 ద్వారా అభ్యంతరం చెప్పవచ్చు

దరఖాస్తు తర్వాత క్షేత్రస్థాయి విచారణ జరిపి తుది నిర్ణయం



తప్పుడు సమాచారంతో ఫారం 7 దాఖలు చేస్తే ఏడాది జైలు శిక్ష

అమరావతి: భారత ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటర్ల జాబితా అత్యంత కీలకమైనది. ఈ జాబితా కచ్చితంగా, పారదర్శకంగా ఉండటం ఎన్నికల నిష్పక్షపాతానికి పునాది. ఈ క్రమంలో, జాబితాలో అనర్హుల పేర్లను చేర్చడాన్ని నిరోధించడానికి లేదా ఇప్పటికే ఉన్న అనర్హుల పేర్లను తొలగించడానికి భారత ఎన్నికల సంఘం మిగతా 2 లో




## రేవంత్ రెడ్డికి 'బెస్ట్ పబ్లిక్ సర్వెంట్' అవార్డు

- కేరళకు చెందిన ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ పురస్కారం
- ప్రజా సంక్షేమ పాలనకు లభించిన జాతీయ గుర్తింపు
- కేరళలోని నిలంబూర్‌లో నేడు అవార్డు ప్రదానోత్సవం
- కార్యక్రమానికి హాజరయ్యేందుకు కేరళ వెళ్లిన సీఎం

# రాష్ట్రంలో నిత్యం ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

- 'తెలంగాణ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్ అండ్ రైల్ సేఫ్టీ బ్యూరో' ను ఏర్పాటు
- 'రాష్ట్ర రోడ్డు భద్రతా మండలి' పరిధిలో ఈ కొత్త వ్యవస్థ ముఖ్యమంత్రి పరిధిలో పనిచేస్తుంది
- 24 గంటలూ అందుబాటులో ఉండేలా ఒక 'రోడ్ యాక్సిడెంట్ రెస్పాన్స్ ఆఫీసర్'

హైదరాబాద్: రాష్ట్రంలో నిత్యం ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ట్రాఫిక్ నిర్వహణ అంటే కేవలం చలానాలు విధించడం, వసూలు చేయడమే కాకుండా, శాస్త్రీయ పద్ధతుల్లో ట్రాఫిక్‌ను నియంత్రించడం, అత్యవసర వైద్య సాయం అందించడమే లక్ష్యంగా 'తెలంగాణ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్ అండ్ రైల్ సేఫ్టీ బ్యూరో' ను ఏర్పాటు చేశారు. 'రాష్ట్ర రోడ్డు భద్రతా మండలి' పరిధిలో ఈ కొత్త వ్యవస్థ ముఖ్యమంత్రి గారి పరిధిలో పనిచేస్తుంది. ఆ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు (జీవో 135) జారీచేసింది. మిగతా 2 లో



## అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాజ్యాంగ విలువలను కాలరాస్తే న్యాయస్థానాలు చూస్తూ ఊరుకోవు




- సుప్రీం తీర్పు.. రేవంత్‌కు చెంపపెట్టు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది గట్టి గుణపాఠం'
- "దేశవ్యాప్తంగా 'సంవిధాన్ బచావో' అంటూ రాజ్యాంగ పరిరక్షణ గురించి రాహుల్‌గాంధీ మాట్లాడుతున్నారు
- కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన మిగతా ఎమ్మెల్యేలతోనూ రాజీనామా చేయించండి

## రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీల్లో విజయం సాధించాలి

### రాష్ట్ర కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకట రాముడు.



కర్నూల్ స్పోర్ట్స్,శివసూర్య, సెప్టెంబర్ 25: కర్నూలు నగర పట్టణం , విఠల్ నగర్ లోని గుడ్ షెఫర్డ్ స్కూల్ క్రీడా మైదానంలో శనివారం నిర్వహించిన కర్నూల్ జిల్లా స్థాయి సీనియర్ షూటింగ్ బాల్ ఎంపిక పోటీల ప్రారంభోత్సవానికి అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కురువ వెంకట రాముడు హాజరయ్యారు. పోటీలలో పాల్గొన్న క్రీడాకారుల పరిచయ కార్యక్రమం అనంతరం వారిని ఉద్దేశించి ప్రసంగిస్తూ నిత్యం క్రీడలు సాధన చేయడం ద్వారా అద్భుత ఫలితాలు సాధించవచ్చునని తెలిపారు. ప్రతిభగల క్రీడాకారులకు ప్రోత్సహించడానికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆహ్వానిత అతిథి గుడ్ షెఫర్డ్ పాఠశాల కరస్పాండెంట్ మిన్నెల్ల క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తమ విద్యాసంస్థ లో చదువుతోపాటు క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనే విధంగా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. గెలుపొందిన బాలురకు బాలికలకు వేరువేరుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ స్కూల్ గేమ్ సెక్రెటరీ రాఘవేంద్ర , జిల్లా షూటింగ్ బాల్ కార్యదర్శి నాగరాజ్ లతో పాటు అంతర్జాతీయ షూటింగ్ బాల్ క్రీడాకారుడు ఉపేంద్ర , సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు సుధాకర్ , కిరణ్ కుమార్ , చంద్రశేఖర్, పరుశ రాముడు, రమ్య, సునంద , సుమంగళ , పాపా బాయ్, అపర్ణ , సులోచన , మాధవి లతో పాటు తదితరులు పాల్గొన్నరు.



## జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ బృందం పర్యటన





నందవరం,శివసూర్య,సెప్టెంబర్ 25: జాతీయ గ్రామీణ ప్రాంతాల్లో (వీవర్స్) చేనేత స్వయం సహాయక సంఘాల కార్యకలాపాలు, పొదుపు వీవర్స్ మహిళలు చేపడుతున్న జీవనోపాధి కార్యక్రమాలను పరిశీలించేందుకు జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (యన్. ఆర్.యల్. యం.) బృందం నందవరం డిఆర్డిఏ వెలుగు ఏపిఎం రాఘవేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం నాగలదిన్నె గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా బృంద సభ్యులు వీవర్స్ సంఘాల మహిళలతో మాట్లాడారు. వారు నిర్వహిస్తున్న జీవనోపాధి కార్యక్రమాలు, ఎదుర్కొంటున్న సమస్యలు, ఆదాయాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై వివరాలు తెలుసుకున్నారు. గ్రామీణ పేద కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాలు కల్పించడం, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ ప్రధాన లక్ష్యాల్లో భాగమని అధికారులు తెలిపారు. పొదుపు లో ఉండి చేనేత పని చేస్తున్న వీవర్స్ సమస్యలు తెలుసుకోవడం జరిగింది.ఈ జీవనోపాధి లో ఇంకా అధిక ఆదాయం రావడానికి మీకు ఎటువంటి సపోర్ట్ మా నుండి కావాలని మహిళలతో అడిగి తెలుసుకోవడం జరిగింది.మహిళల సుస్థిర ఆదాయం పొందడానికి కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటుకు కావలసిన అనుకూల పరిస్థితులను పరిశీలించడం జరిగింది.గ్రామంలో చేనేత వృత్తి చేస్తున్న పొదుపు మహిళల తో, మాస్టర్ వీవర్స్ తో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో (యన్.ఆర్ యల్. యం).(యన్. ఆర్. పి. యస్.)టీమ్ నుండి నీలెందు ముఖర్జీ ,గౌతమ్ మంజుందర్ , విజయవాడ సెర్ప్ నాన్ ఫార్మ్ పి. ఇ కుమార స్వామి, యం. బి. ఓ. యల్.దిగినర్ హరి గోపాల్ ,ప్రకాష్ ఎఫ్ ఇ , నందవరం ఎంఎంఎస్ ప్రెసిడెంట్ , గోవిందమ్మ , కార్యదర్శి లక్ష్మి,ఏపీఎం రాఘవేంద్ర , సీసీ లు , వసుంధర , ముక్కన్న , మల్లేష్ , చెన్నమ్మ , విఓఏ లు శేఖర్ , మునీర్ పొదుపు మహిళలు పాల్గొన్నారు.



## పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి ఘనంగా నిర్వహణ






చీరాల,శివసూర్య,సెప్టెంబర్ 25: మేరా యువ భారత్, గుంటూరు ఆధ్వర్యంలో బాపట్ల జిల్లాలోని చీరాల సెయింట్ మార్క్ లూథరన్ జూనియర్ కళాశాలలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్డ్స్ ఎన్జీఓ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ దేశానికి అందించిన సేవలు, ఆయన ఆలోచనలు, సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని వక్తలు వివరించారు. యువత దేశ నిర్మాణంలో బాధ్యతాయుతంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సెయింట్ మార్క్ లూథరన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ గారపాటి పుష్ప రాజు, కార్డ్స్ ఎన్జీఓ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ నాదెండ్ల కోటేశ్వరరావు, శ్రీమతి జి. మంజులాదేవి, శ్రీమతి వి. విజయశీలారాణి, శ్రీ పి. చిన్నప్ప, శ్రీమతి ఎన్. సుమ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే ఎంజీఆర్ పర్యటన

### పొంగిపొర్లిన అడ్డుబంగి గెడ్డ
### రెల్లి వీధిలోకి చేరిన వరద నీరు
### నీట మునిగిన ఇళ్లను స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే
### బాధిత కుటుంబాల ఇబ్బందులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే
### వరద నీటిని తక్షణమే తొలగించేందుకు అధికారులకు ఆదేశాలు
### ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి ఎమ్మెల్యే



మెళియాపుట్టి, శివ సూర్య, సెప్టెంబర్ 25: పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండల కేంద్రంలోని అడ్డుబంగి గెడ్డ భారీ వర్షాల కారణంగా పొంగిపొర్లడంతో రెల్లి వీధిలోకి వరద నీరు చేరి పలు ఇళ్లలోకి నీరు చొచ్చుకుపోయింది.ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు వెంటనే స్పందించి రెల్లి వీధిలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు.కాలనీలో వరద నీరు చేరిన ఇళ్లను స్వయంగా పరిశీలించి, స్థానిక ప్రజలతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.వరద నీటిని వీలైనంత త్వరగా తొలగించడంతో పాటు కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన సహాయక చర్యలను వేగవంతం చేయాలని సూచించారు.ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.



## ప్రమాదం చెప్పి రాదు! ప్రమాదాల గూర్చి చెప్పుతున్నా ప్రజలకు వినడం రాదు!!

అమరావతి,శివసూర్య, సెప్టెంబర్ 25: మైనర్లు బైక్ నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి, అలాగే దీనివల్ల ఎంతోమంది యువకులు ప్రాణాలు కోల్పోతున్నారు. అతివేగం, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం, మరియు ట్రాఫిక్ నిబంధనలు తెలియకపోవడం వల్ల ఈ ప్రమాదాలు జరుగుతున్నాయి.



మెజార్టీ బైక్ యాక్సిడెంట్స్.. మైనర్స్ చేస్తున్నవే

మన జిల్లాలోనే కాదు, మన రాష్ట్రంలోనే కాదు, మన దేశం మొత్తం మీదుగా జరుగుతున్న బైక్ యాక్సిడెంట్స్ అన్ని

ఇంచు మించు 18 ఏళ్ళ వయస్సు వారు చేస్తున్నవే

అని గణంకాలు చెప్తున్నాయి.

**లేత వయసు.... భారీ ద్విచక్ర వాహనాలు**

**బంగారు భవిష్యత్తు- వేగంగా నడపటంతో చిత్తుచిత్తు**

**ఒకే బండిపై ముగ్గురు నల్గురు - తీవ్ర గాయాలు .**

**వాహనాలపై విన్యాసాలు - ప్రమాదాలకు కారణాలు**

మెనర్స్ నడపటం

నేరం - అయినా తల్లిదండ్రుల ఆమోదం !

ఫ్యాషన్ కేసు అతి వేగంగా నడపడం -

ప్రమాదాలతీరు తెలియక పరమదించడం!!

తల్లి దండ్రులకు ఎనలేని

శోకం -ఇశీత జరుగుతున్నా మారని మన సమాజం!!!

యాక్సిడెంట్స్ గూర్చి పేపర్స్ లో చదువుతున్నా,

టి వి ల్లో చూస్తూన్నా, చదివి .... విజ్ఞతతో

పాటించివల్సిన మైనర్స్,చూసి బుద్ధిగా జీవించాల్సిన

మైనర్స్ అవి పాటిస్తే సమాజంలో విలువ ఉండదని అనుకుంటూన్నారు. రూల్స్ కరెక్టా పాటిస్తే రూలరే అవు తారు గాని




తమతమ కుటంబాలను రోధించే స్థితికి తీసుకురారు.

వయస్సు రాకుండా బండి నడపటశీ మొదటి నేరం!!!!

వయస్సు వచ్చినంత

మాత్రాన వేగం పెంచి

మాత్రాన వెహికల్ ను ప్రమాదాలకు గురి చేయడం రెండవ అతి పెద్ద నేరం!!!!!

వాహనాలను వేగంగా నడుపుతున్న వారు కేవలం మైనర్లు, యువకులే కాదు. చాలాసార్లు పెద్దవయస్కులు కూడా అదే నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. నేటి కాలంలో బైక్‌పై గానీ, కారులో గానీ బయటకు వెళ్లడం అంటే ఒక యుద్ధానికి వెళ్లినట్టే అనిపిస్తోంది. ఎందుకంటే, యుద్ధానికి వెళ్లినవారు తిరిగి వస్తారో లేదో తెలియనట్లే, నేడు బయటకు వెళ్లిన ప్రయాణికులు క్షేమంగా ఇంటికి చేరతారో లేదో అనే ఆందోళన నెలకొంది. రోడ్డుపై ఎప్పుడు ఏ ప్రమాదం ఎదురవుతుందో చెప్పలేం. అకస్మాత్తుగా పశువులు రోడ్డుమీదకు వస్తుంటాయి. కుక్కలు, పందులు, గాడిదలు, ఆవులు, గేదెలు అడ్డంగా రావడం సాధారణమైపోయింది. మనం ఎంత జాగ్రత్తగా వెళ్తున్నా, వెనుక నుంచి లేదా ఎదురుగా వస్తున్న వాహనం ఢీకొంటే ప్రమాదం మనకే జరుగుతుంది. ముఖ్యంగా ఓవర్‌టేకింగ్ సమయంలోనే ఎక్కువ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ప్రమాదం చెప్పి రాదు. ప్రమాదాల గురించి ఎంత అవగాహన కల్పించినా, చాలామంది వాటిని పట్టించుకోవడం లేదు. ఒకప్పుడు మనుషులు ఎక్కువగా నడుచుకుంటూ వెళ్లేవారు. తరువాత కొంత సౌకర్యం కోసం ఎద్దుబండ్లు, గుర్రపు బండ్లు వంటి రవాణా మార్గాలను ఉపయోగించారు. కాలక్రమేణా సాంకేతికత అభివృద్ధి చెందడంతో సైకిళ్లు, మోపెడ్లు, బైకులు వచ్చాయి. ఇప్పుడు అత్యంత వేగంతో దూసుకెళ్లే కార్లు అందుబాటులోకి వచ్చాయి. “నిదానమే ప్రధానము” అనే సూక్తికి నేడు విలువ తగ్గిపోయింది. ప్రతిదీ వేగంగా జరగాలనే ఆలోచన పెరిగింది. అందుకే మరణం కూడా వేగంగానే మనుషులను వెంటాడుతోంది. అత్యవసర పనులకు బైక్ ఉపయోగించవచ్చు. కుటుంబ సభ్యులు నలుగురు, ఐదుగురు కలిసి ప్రయాణించాల్సిన సందర్భాల్లో కారు ఉపయోగించవచ్చు. కానీ ప్రతి చిన్న పనికీ,



అవసరం లేకపోయినా వాహనాలను ఉపయోగిస్తూ పెట్రోలు, డీజిల్, గ్యాస్ వృథా చేయడం ద్వారా దేశ సంపదను వృథా చేయడం మంచిది కాదు.

**అన్నిటికంటే గొప్ప సంపద మనిషి ప్రాణం.....**



సామాజిక శాస్త్రవేత, కవి, రచయిత, డా. మేడపాటి ఇమ్మానుయేల్

అన్నిటికంటే గొప్ప సంపద మనిషి ప్రాణం. మనం, మన కుటుంబాలు, మనుషులే అసలైన సంపద. నేడు మన సంతోషాన్ని, ప్రశాంతతను దెబ్బతీస్తున్న వాటిలో వాహనాల అధిక వినియోగం, వాహనాల శబ్దం, వాహనాల వల్ల కలిగే కాలుష్యం, రోడ్డు ప్రమాదాలు ప్రధానమైనవి. ఇన్సూరెన్స్ ద్వారా డబ్బులు తిరిగి రావచ్చు, కానీ ఒకసారి కోల్పోయిన ప్రాణం మాత్రం ఎన్నటికీ తిరిగి రాదు. అందుకే వేగం కంటే ప్రాణానికి విలువ ఇవ్వాలి. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, బాధ్యతాయుతంగావాహనాలు నడపడం ప్రతి ఒక్కరి కర్తవ్యం...అని సామాజిక శాస్త్రవేత, కవి, రచయిత, డా. మేడపాటి ఇమ్మానుయేల్ తెలిపారు.

## గోమాత సంరక్షణకు ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలి

### గోమాతను జాతీయ స్థాయిలో గుర్తించాలి: సఫారే గోవిందరాజులు
### భారతీయ సంస్కృతి, వ్యవసాయంలో గోమాతకు విశిష్ట స్థానం
### గోమాత ప్రాముఖ్యతను ప్రజల్లో విస్తృతంగా చాటాలి: గుజ్జుల గౌరీశ్వర నాయుడు



కర్నూలు,శివసూర్య, సెప్టెంబర్ 25: నందికొట్కూరు పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త గుజ్జుల గౌరీశ్వర నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం నందికొట్కూరులోని ఆయన స్వగృహంలో గోమాత సంరక్షణ, గోమాతకు జాతీయ స్థాయిలో గుర్తింపు, తెలుగు రాష్ట్రాల్లో గోమాతను రాజమాతగా గుర్తించడం తదితర అంశాలపై ప్రత్యేక



సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కర్నూలు వాస్తవ్యులు, గోమాత సంరక్షణ సంకల్ప దీక్షపరుడు సఫారే గోవిందరాజులు విశిష్ట అతిథిగా, ‘స్మరణ న్యూస్’ పత్రిక న్యూస్ రిపోర్టర్ పీట్ల రవి అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సఫారే గోవిందరాజులు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, గ్రామీణ జీవన విధానంలో గోమాతకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. గోమాత సంరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని కోరారు. గోసంరక్షణకు సంబంధించిన ప్రజలలో అవగాహన పెంచడంతో పాటు, గోమాతలను సంరక్షించే సంస్థలు, వ్యక్తులకు అవసరమైన సహకారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గుజ్జుల గౌరీశ్వర నాయుడు మాట్లాడుతూ భారతదేశ ఆచార, సంప్రదాయాలు, వ్యవసాయ ఆధారిత జీవన విధానంలో గోమాతకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. పశుసంపదను పరిరక్షించడం ద్వారా రైతులకు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు అనేక విధాలుగా ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. గోమాత సంరక్షణపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే నందికొట్కూరు పట్టణంలోని మిడుతూరు రోడ్డులో అల్వాల కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోసంరక్షణ కేంద్రం ద్వారా గోసేవకు సహకరించేందుకు ఆసక్తి ఉన్న రైతులకు, అవసరమైన వారికి ఉచితంగా ఆవులను అందించే కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. అదేవిధంగా నందికొట్కూరు పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ఆవు పాలు, ఆవు పేడను ఉచితంగా అందించే కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోమాత సంరక్షణకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని, గోసంరక్షణ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని సమావేశంలో పాల్గొన్న వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు. నితీష్ మెడికల్ స్టోర్ అధినేత మాలే రాజేష్, షీలా షోరూం యజమాని రవి, పీ. మార్ట్ యజమాని యశ్వంత్, ఫేమస్ ఆప్టికల్స్ ప్రొప్రైటర్ పార్థసారథి, విశ్వనాథం, శేషయ్య, బచ్చు శ్రీనివాసులు, పురుగు మందుల



దుకాణాల సహాయకులు హరికృష్ణ, మధుమోహన్ చౌదరి, ప్రముఖ ఆర్టిస్ట్ తిరుమల, నందికొట్కూరు మిడుతూరు రోడ్డులోని గోసంరక్షణ శాల నిర్వాహకులు అల్వాల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలులో అత్యాధునిక పరికరాలతో కూడిన మొబైల్ ఫోరెన్సిక్ ల్యాబోరేటరి వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన...

## - కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

### కేసుల్లో కన్విక్షన్ రేటు(శిక్షల శాతం) పెంచేందుకు సాంకేతిక ఆధారాలు కీలకం.
### శాస్త్రీయ ఆధారాల సేకరణతోనే ... నేరస్తులకు కఠిన శిక్షలు.
### కేసుల సత్వర దర్యాప్తును దోషుల నిర్ధారణకు శాస్త్రీయ ఆధారాలే కీలకం... కర్నూలు ఎస్పీ.
### ముఖ్యమైన నేర ప్రదేశాలకు నేరుగా చేరుకోనున్న మొబైల్ ఫోరెన్సిక్ వాహనం.

కర్నూలు,శివసూర్య,సెప్టెంబర్25: నేర పరిశోధనలో శాస్త్రీయ పద్ధతులను పటిష్టం చేస్తూ, నేర దర్యాప్తును మరింత పటిష్టం చేసేందుకు , నేరస్తులకు త్వరితగతిన శిక్షలు పడేలా చేసేందుకు అత్యాధునిక సాంకేతిక పరికరాలతో కూడిన మొబైల్ ఫోరెన్సిక్ ల్యాబోరేటరి వాహనాన్ని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గారు శుక్రవారం జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి వాహనాన్ని ప్రారంభించారు.



**అనంతరం కర్నూలు ఎస్పీ గారు మీడియాతో మాట్లాడుతూ...**

కేవలం కేసులు నమోదు చేయడమే కాకుండా, నేరం చేసిన వారికి చట్టపరంగా కఠిన శిక్షలు పడే శాతాన్ని శాస్త్రీయ దర్యాప్తు ద్వారా గణనీయంగా పెంచాలని రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి గారు పలు సమీక్షా సమావేశాల్లో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. అందులో భాగంగానే జిల్లాకు కేటాయించిన ఈ మొబైల్ ఫోరెన్సిక్ వాహనాన్ని నేర దర్యాప్తు విభాగాలకు ఎంతగానో ఉపయోగపడనుందున్నారు . ఈ వాహనంలో నేర స్థలాన్ని విశ్లేషించేందుకు వేలిముద్రలను కచ్చితత్వంతో సేకరించే పరికరాలు, కంటికి కనిపించని రక్తపు మరకలను సైతం సులువుగా గుర్తించే ప్రత్యేక టార్చ్‌లు, డీఎన్ఏ శాంపిల్ కలెక్షన్ కిట్స్ కిట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. నేరం చూశామని చెప్పిన ప్రత్యక్ష సాక్షులు కోర్టు ట్రయల్ సమయంలో వాంగ్మూలం మార్చినా , ఘటనా స్థలంలో సేకరించిన శాస్త్రీయ, ఫోరెన్సిక్ ఆధారాలను ఎవరూ మార్చలేరని, వాటి ఆధారంగా నిందితులకు తప్పనిసరిగా శిక్ష పడేలా చేయవచ్చన్నారు. ముఖ్యమైన సీన్ ఆఫ్ క్రైమ్‌ల వద్ద కు ఈ వాహనం నేరుగా వెళ్లి,అక్కడి ఆధారాలను శాస్త్రీయ పద్ధతిలో సేకరించడం ద్వారా కేసుల దర్యాప్తును మరింత పటిష్టం చేయవచ్చన్నారు. మౌఖిక, పరిస్థితుల ఆధారాలతో పోలిస్తే శాస్త్రీయ ఆధారాలు కోర్టుల్లో అత్యంత కీలకమన్నారు. రాబోయే రోజుల్లో మొబైల్ ఫోరెన్సిక్ వాహానాన్ని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. మొబైల్ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీ సేవలు నిరంతరం సమర్థవంతంగా అందేలా దీని నిర్వహణకు అవసరమైన అర్హత గల శాస్త్రీయ సిబ్బంది నియామక ప్రక్రియను కూడా వేగవంతం చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో నేరాల విచారణ, కన్విక్షన్ రేటు కు మరింత సమర్థవంతంగా మెరుగుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, డిఎస్పీలు వెంకటరామయ్య, రాఘవేంద్ర, దుర్గాప్రసాద్, ఉపేంద్రబాబు, వెంకటరమణ, ఎఫ్ ఎస్ ఎల్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ కుమార్, ఫింగర్ ప్రింట్ సిఐ పవన్ కుమార్ రెడ్డి , డిసిఆర్బి సిఐ గుణశేఖర్ బాబు పాల్గొన్నారు.



శివ సూర్య
APTEL - 16423 ఎడిటర్: ఐ. శివరాముడు


## మాడుగుల కుటుంబ సభ్యులు కిడ్నీ బాధితుడికి 73 వేలు ఆర్థిక సహాయం



మెళియాపుట్టి, శివ సూర్య సెప్టెంబర్ 25: ఇటీవల కిడ్నీ బాధతో బాధపడుతున్న బాధితుడికి మెళియాపుట్టి వాస్తవ్యులు మాడుగుల కుమారస్వామి ఫ్యామిలీ కలిపి 73 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వివరాలు కి వెళ్తే....మెళియాపుట్టి గ్రామానికి చెందిన నౌపాడ భాస్కర్‌రావు కుమారుడు శివాజీ కిడ్నీ సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాడుగుల కుమారస్వామి ఫ్యామిలీ మానవులు, మనవరాలు కుటుంబ సభ్యులు కలిపి 63 వేల రూపాయలు, స్నేహితుడు హైదరాబాద్ నివాసి అలహరి అజయ్ కుమార్ దంపతులు 10 వేల రూపాయలు మానవతా దృక్పథంతో స్పందించి ,వైద్య ఖర్చుల నిమిత్తం రూ.73 వేల రూపాయలు ఆర్థిక సహాయం రమణయ్య, లింగరాజు, భానుజీ ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శివాజీ ఆపరేషన్ నిమిత్తం ఈ చిన్న సహాయాన్ని అందిస్తున్నట్లు తెలియజేశారు. భగవంతుడు శివాజీకి నిండు నూరేళ్ల ఆయురారోగ్య ఇవ్వాలని కోరారు.

## మానవతా దృక్పథంతో శివ కుటుంబానికి 10 వేల ఆర్థిక సాయం



మెళియాపుట్టి, శివ సూర్య సెప్టెంబర్ 25: రైలు ప్రమాదంలో మృతి చెందిన శివ కుటుంబ సభ్యులను శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అనపాన రాజశేఖర్ రెడ్డి10,000 ఆర్థిక సహాయం అందించారు.మెళియాపుట్టి మండల కేంద్రంలో గల స్థానిక ఎస్టీ వీధిలో నివసిస్తున్న సవర కృష్ణారావు, అను దంపతులకు చెందిన కుమారుడు సవర శివ టెక్కలి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతూ ఇటీవలే టెక్కలిలో జరిగిన రైలు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మరణించిన విషయం అందరికి తెలిసిందే. గిరిజన మృతుడి కుటుంబ ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా తక్షణ సహాయార్థం శాసనసభ్యులు మామిడి గోవిందరావు(ఎంజీఆర్) ఆదేశానుసారం 10,000/- రూపాయల ఆర్థిక సహాయమును కుటుంబ సభ్యులకు అందజేశారు.మృతి చెందిన విద్యార్థి సవర శివ కుటుంబానికి ఎమ్మెల్యే దృష్టిలో పెట్టి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అతనితోపాటు గాలి రామారావు, పాస్టర్ నీలాపు రామచంద్ర,(విచిత్రో)పట్నాన ఈశ్వర్ రెడ్డి దుక్క శంకర్ రెడ్డి, గాలి రామకృష్ణ, గాలి శంకర్, విశ్వనాథం, కొత్త హేమంత్ రెడ్డి,నూకరాజు,సవర గోవిందు,సవర విజయ తదితరులు పాల్గొన్నారు

## మోడరన్ పులస్త్య ఆయుర్వేదిక్ ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించిన డా. శ్రీనివాసరావు



జడ్చర్ల, శివసూర్య సెప్టెంబర్ 25: జడ్చర్లలో మోడరన్ పులస్త్య ఆయుర్వేదిక్ ఆధ్వర్యంలో డాక్టర్ ఈమని శ్రీనివాసరావు నేతృత్వంలో ప్రజలకు ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద విధానాలు, ఆరోగ్య పరిరక్షణలో వాటి ప్రాధాన్యత, వివిధ ఔషధ మొక్కలు మరియు సహజ ఉత్పత్తుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రస్తుత కాలంలో ఆరోగ్య సమస్యలకు మందులను వైద్యుల సూచన మేరకు మాత్రమే వినియోగించాలని సూచించారు. అలాగే నాభి నూనె, తులసి వంటి సహజ పదార్థాల ప్రాముఖ్యత, వాటి వినియోగ విధానాలపై డాక్టర్ ఈమని శ్రీనివాసరావు వివరించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, సహజ విధానాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్. హెచ్.ఎస్. వెల్నెస్ సత్యనారాయణ ధూప దీప నైవేద్య అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు వాసుదేవ శర్మ, ఆచార్య చక్రవర్తి చార్యులు తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించే ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని వారు ఆకాంక్షించారు.

## వికాస తరంగిణి జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డికి శుభాశీస్సులు



గద్వాల,శివసూర్య సెప్టెంబర్ 25: జోగులాంబ గద్వాల జిల్లా వికాస తరంగిణి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి జన్మదిన సందర్భంగా ఆయనకు శుభాభివందనాలు, మంగళాశాసనాలు వెల్లువెత్తాయి. మల్దకల్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అర్చక సంఘం ఆధ్వర్యంలో ఐజ మున్సిపాలిటీ తుపత్రాల గ్రామంలోని శ్రీ గుంటి రంగనాథ స్వామి ఆలయంలో వెంకటేశ్వర రెడ్డి పేరుమీద ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆచార్య స్వామివారిని ఆకాంక్షిస్తూ ప్రార్థించారు. వికాస తరంగిణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మరింత సేవ చేయాలని, భవిష్యత్తులో ఎన్నో ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి సేవా నిరతిని చాటాలని ఈ సందర్భంగా ఆచార్య చక్రవర్తి చార్యులు ఆకాంక్షించారు. ప్రజాసేవే పరమ లక్ష్యంగా ముందుకు సాగుతూ, ధర్మం--సేవ--ఆధ్యాత్మికతకు ప్రాధాన్యతనిస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయనకు మంగళాశాసనాలు అందించారు. త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామివారి మంగళాశాసనాలు ఎల్లప్పుడూ వారికి, వారి కుటుంబ సభ్యులకు ఉండాలని ఆకాంక్షించారు. వెంకటేశ్వర రెడ్డి కుటుంబ సభ్యులు సర్వకాల సర్వావస్థలలో ఆయురారోగ్య ఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో తులతూగాలని శ్రీ గుంటి రంగనాథ స్వామివారిని ప్రార్థించినట్లు ఆచార్య చక్రవర్తి చార్యులు తెలిపారు.

## అనంత పద్మనాభ వ్రత సందర్భంగా గుంటి రంగనాథుడికి ప్రత్యేక పూజలు

అలంపూర్, శివసూర్య సెప్టెంబర్ 25: అనంత పద్మనాభ స్వామి వ్రత శుభ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ తాలూకా ఐజ మున్సిపాలిటీ 6వ వార్డు తుపత్రాల గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ గుంటి రంగనాథ స్వామివారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనంత పద్మనాభ స్వామి అష్టోత్తర శతనామావళిని భక్తిశ్రద్ధలతో నిర్వహించి, గుంటి రంగనాథ స్వామివారికి మంగళస్నానాలు, మంగళాష్టకాలు, ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలను జోగులాంబ గద్వాల జిల్లా ధూప దీప నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు ఆచార్య చక్రవర్తి చార్యులు ప్రత్యేక శ్రద్ధతో నిర్వహించారు. పూజ అనంతరం భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు స్వామివారి ఆశీస్సులు పొందుతూ భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



### భయాందోళనలో కల్లుదేవ కుంట విద్యార్థులు

మంత్రాలయం శివ సూర్య మంత్రాలయంలోని కల్లుదేవకుంట ప్రాథమిక పాఠశాలలో 120 మంది చిన్నారుల భద్రత అయోమయంగా మారింది. కాంపౌండ్ వాల్ లేకపోవడంతో రాత్రి వేళ అసాంఘిక శక్తులు స్కూల్లో మద్యం తాగి ఆవరణంలో ఉన్న లైటును పగలగొట్టారు. పక్కనే నీటి కుంట, విష సర్పాల భయంతో విద్యార్థులు వణికిపోతున్నారు. ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రవహరీ గోడ నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు.

### మంత్రాలయంలో అంగన్వాడీ ఉత్సవం-పోషణపై అవగాహన

మంత్రాలయం శివ సూర్య:ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజాసేవ సందర్భంగా సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా మంత్రాలయం అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ ఉత్సవం నిర్వహించారు. సూపర్ వైజర్లు సుమిత్రమ్మ, వీర గోవిందమ్మ ఆదేశాల మేరకు కార్యకర్త భీమేశ్వరి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. పోషణ, మాతృ సంరక్షణ, టీకాలు, ప్రభుత్వ పథకాలపై తల్లులు, పిల్లలకు అవగాహన కల్పించారు. స్థానిక మహిళలు పాల్గొన్నారు.

### రాచమర్రి మోడల్ స్కూల్ విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

మంత్రాలయం శివసూర్య:మంత్రాలయం మండలం రాచమర్రి మోడల్ స్కూల్లో 9 నుంచి 12వ తరగతి వృత్తి విద్యా విద్యార్థులు పారిశ్రామిక సందర్శనలో భాగంగా ఎమ్మిగనూరు శ్రీ నీలకంఠేశ్వర ఐటీఐ కళాశాలను సందర్శించారు. ఖు-ఖుమా, ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్‌వేర్ విభాగాల విద్యార్థులు ఉపాధి అవకాశాలు, యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి సందర్శనల వల్ల జ్ఞానం పెరుగుతుందని ప్రిన్సిపల్ అశోక్ నాయక్ అన్నారు.

### అనంత చతుర్దశి వ్రతం.. సుబుధేంద్ర తీర్థుల పూజలు

మంత్రాలయం శివ సూర్య:పవిత్ర అనంత చతుర్దశి సందర్భంగా మంత్రాలయం శ్రీమఠంలో శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ శ్రీ మూల రామదేవర పూజ సందర్భంగా అనంత చతుర్దశి వ్రతాన్ని నిర్వహించారు. స్వామీజీ వ్రత ఆచారాలను పాటిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. ఈ పవిత్ర సందర్భంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామీజీ ఆశీస్సులు పొందారు. మఠం ప్రాంగణం భక్తిభావంతో నిండిపోయింది.

### చట్నీహాళ్లిలో ప్రకృతి పొలం పరిశీలన

మంత్రాలయం శివ సూర్య:జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి మంత్రాలయం మండలం చట్నీహాళ్లిలో రైతు లక్ష్మి ప్రకృతి వ్యవసాయ పొలాన్ని పరిశీలించారు. 0.70 ఎకరాల్లో మినుము, అలసంద, సజ్జ, గోరుచిక్కుడు, పెసర, బీర, దోస పంటలను సహపంటగా సాగు చేస్తున్నారు. రసాయనాలు లేకుండా జీవామృతాలతో సాగు చేసి రూ.20 వేలు ఆదాయం పొందారని తెలిపారు. ఏడిఏ మహమ్మద్ బాషా, మండల వ్యవసాయ అధికారి గణేషూ బసవరాజు పాల్గొన్నారు.

## భయాందోళనలో కల్లుదేవ కుంట విద్యార్థులు



మంత్రాలయం శివ సూర్య మంత్రాలయంలోని కల్లుదేవకుంట ప్రాథమిక పాఠశాలలో 120 మంది చిన్నారుల భద్రత అయోమయంగా మారింది. కాంపౌండ్ వాల్ లేకపోవడంతో రాత్రి వేళ అసాంఘిక శక్తులు స్కూల్లో మద్యం తాగి ఆవరణంలో ఉన్న లైటును పగలగొట్టారు. పక్కనే నీటి కుంట, విష సర్పాల భయంతో విద్యార్థులు వణికిపోతున్నారు. ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రవహరీ గోడ నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు.

## మాధవరం వంకలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు?



మంత్రాలయం శివ సూర్య:మంత్రాలయం మండలంలోని మాధవరం, చట్నహాళ్లి గ్రామాల సరిహద్దు వంకలో రియల్‌ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు చేపట్టారని పలువురు ఆరోపిస్తున్నారు. టాటా హిటాచీ యంత్రం, లారీలతో మట్టిని చట్నహాళ్లి పొలాలకు తరలించారని స్థానికులు తెలిపారు. అధికారులు మాత్రం చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## మంత్రాలయంలో అంగన్వాడీ ఉత్సవం- పోషణపై అవగాహన



మంత్రాలయం శివ సూర్య:ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజాసేవ సందర్భంగా సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా మంత్రాలయం అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ ఉత్సవం నిర్వహించారు. సూపర్ వైజర్లు సుమిత్రమ్మ, వీర గోవిందమ్మ ఆదేశాల మేరకు కార్యకర్త భీమేశ్వరి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. పోషణ, మాతృ సంరక్షణ, టీకాలు, ప్రభుత్వ పథకాలపై తల్లులు, పిల్లలకు అవగాహన కల్పించారు. స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## రాచమర్రి మోడల్ స్కూల్ విద్యార్థుల పారిశ్రామిక సందర్శన




మంత్రాలయం శివసూర్య:మంత్రాలయం మండలం రాచమర్రి మోడల్ స్కూల్లో 9 నుంచి 12వ తరగతి వృత్తి విద్యా విద్యార్థులు పారిశ్రామిక సందర్శనలో భాగంగా ఎమ్మిగనూరు శ్రీ నీలకంఠేశ్వర ఐటీఐ కళాశాలను సందర్శించారు. ఖు-ఖుమా, ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్‌వేర్ విభాగాల విద్యార్థులు ఉపాధి అవకాశాలు, యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి సందర్శనల వల్ల జ్ఞానం పెరుగుతుందని ప్రిన్సిపల్ అశోక్ నాయక్ అన్నారు.

## అనంత చతుర్దశి వ్రతం.. సుబుధేంద్ర తీర్థుల పూజలు



మంత్రాలయం శివ సూర్య:పవిత్ర అనంత చతుర్దశి సందర్భంగా మంత్రాలయం శ్రీమఠంలో శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ శ్రీ మూల రామదేవర పూజ సందర్భంగా అనంత చతుర్దశి వ్రతాన్ని నిర్వహించారు. స్వామీజీ వ్రత ఆచారాలను పాటిస్తూ ప్రత్యేక పూజలు చేశారు. ఈ పవిత్ర సందర్భంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామీజీ ఆశీస్సులు పొందారు. మఠం ప్రాంగణం భక్తిభావంతో నిండిపోయింది.

## చట్నీహాళ్లిలో ప్రకృతి పొలం పరిశీలన



మంత్రాలయం శివ సూర్య:జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి మంత్రాలయం మండలం చట్నీహాళ్లిలో రైతు లక్ష్మి ప్రకృతి వ్యవసాయ పొలాన్ని పరిశీలించారు. 0.70 ఎకరాల్లో మినుము, అలసంద, సజ్జ, గోరుచిక్కుడు, పెసర, బీర, దోస పంటలను సహపంటగా సాగు చేస్తున్నారు. రసాయనాలు లేకుండా జీవామృతాలతో సాగు చేసి రూ.20 వేలు ఆదాయం పొందారని తెలిపారు. ఏడిఏ మహమ్మద్ బాషా, మండల వ్యవసాయ అధికారి గణేషూ బసవరాజు పాల్గొన్నారు.

## గంగమ్మ చెంతకు చేరిన గణపయ్య



మంత్రాలయం శివసూర్య:11 రోజులుగా పూజలందుకున్న గణనాథుడు తుంగభద్ర గంగమ్మ ఒడికి చేరాడు. మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం ఆధ్వర్యంలో గురు సార్వభౌమ సంస్కృత పాఠశాల ఆవరణంలోని వినాయకుడికి పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థ స్వామీజీ మంగళహారతులు ఇచ్చారు. విద్యార్థుల కోలాటాలు, డీజే శబ్దాలు లేకుండా నాదస్వర సన్నాయి మేళంతో అందంగా అలంకరించిన ట్రాక్టర్‌లో గణనాథుడిని తుంగభద్ర నదికి తీసుకెళ్లి పూజలు చేసి నిమజ్జనం చేశారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ టీచర్ కరవు!



మంత్రాలయం శివసూర్య:మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులకు కేవలం ఒక కాంట్రాక్ట్ హిందీ టీచర్ మాత్రమే ఉన్నారు. రెగ్యులర్ హిందీ ఉపాధ్యాయులు లేకపోవడంతో తెలుగు పీరియడ్ తర్వాత హిందీ క్లాస్ సమయం వృథా అవుతోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రథమ భాష అయిన హిందీ నేర్చుకునే అవకాశం లేక చదువు దెబ్బతింటోందని తల్లిదండ్రులు ఆందోళన చెందుతూ, వెంటనే రెగ్యులర్ టీచర్ నియమించాలని కోరుతున్నారు.

## రేషన్ తూకంలో మోసానికి చెక్ - మంత్రాలయంలో కాటాల తనిఖీ



మంత్రాలయం, సెప్టెంబర్ 25: రేషన్ బియ్యం పంపిణీలో మోసాలకు చెక్ పెట్టేందుకు మంత్రాలయం తహసీల్దార్ కార్యాలయంలో వార్షిక తనిఖీలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల రేషన్ డీలర్లకు చెందిన ఎలక్ట్రానిక్ తూనిక యంత్రాలను అధికారులు పరిశీలించారు. తూకంలో పారదర్శకత కోసం ప్రతి ఏటా తనిఖీలు తప్పనిసరి అని, ప్రభుత్వ రసీదుతో రూ.1000 వసూలు చేసి స్టాంపింగ్ చేస్తున్నట్లు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



వికారాబాద్ జిల్లా పరిగి : కుల్కచర్ల మండల కేంద్రంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ డబ్బులను అవసరానికి సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ భీమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ నాయక్, పాంబండ దేవాలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, చౌడపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అశోక్, కాంగ్రెస్ నాయకులు రామ్మోహన్ శర్మ, శివరాం, కృష్ణారెడ్డి, రవీందర్, వెంకటయ్య గౌడ్, రామ్ లాల్, శ్రీనివాస్, జంగయ్య, ఎల్లయ్య భారత్ రెడ్డి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై సుప్రీంలో పిల్



ఢిల్లీ: సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై విచారణ జరపాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఎస్ఐఆర్‌లో అవకతవకలు, ఓటర్ల జాబితాలో అక్రమాలకు పాల్పడ్డారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఏకపక్షంగా ఫారం 6లో మార్పులను ఇద్దరు ఎన్నికల కమిషనర్లు వ్యతిరేకించిన నేపథ్యంలో విచారణ జరపాలని పిటిషన్‌లో అభ్యర్థించారు. జ్ఞానేష్ కుమార్ ఏకపక్ష నిర్ణయాల వల్ల అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కు కోల్పోయారని పిటిషనర్ పేర్కొన్నారు. మరోవైపు, జ్ఞానేశ్ కుమార్‌ను బాధ్యతల నుంచి తొలగించేందుకు లోక్‌సభ, రాజ్యసభలో తీర్మానం చేయాలని కోరుతూ త్వరలోనే ప్రతిపక్షాలు మరోసారి నోటీసు ఇవ్వనున్నట్లు సమాచారం. జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించాలంటూ ప్రతిపక్షాలు చేస్తున్న మూడో ప్రయత్నమిది కావడం గమనార్హం. న్యాయ నిపుణుల అభిప్రాయం తీసుకుని రూపొందించే ఈ నోటీసును వచ్చే వారం పార్లమెంట్ ఉభ య సభల్లో అందజేసే అవకాశాలున్నాయని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఇద్దరు కమిషనర్లు లేవనెత్తిన అభ్యంతరాలను పట్టించుకోకుండానే ప్రధాన ఎన్నికల కమిషనర్, స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్'ప్రచురించిన పరిశోధనాత్మక కథనం దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపిన సంగతి తెలిసిందే. గత పది నెలల కాలంలో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్‌జోషీలు మొత్తం 14 సార్లు వివిధ నిర్ణయాలపై తమ అభ్యంతరాలను లిఖితపూర్వకంగా వ్యక్తం చేశారని, అనధికారిక, అక్రమ ఉత్తర్వులంటూ తెలిపినప్పటికీ ఆ నిర్ణయాలు అమలయ్యాయని ఈ కథనం ఆరోపించింది.

# ఎయిరిండియా పైలట్ సస్పెన్షన్.. ఏం జరిగిందంటే..?




ఢిల్లీ: జ్యూరిక్ విమానాశ్రయంలో ఢిల్లీకి విమానం బయలుదేరే ముందు నిర్వహించిన ఆల్కహాల్ పరీక్షలో ఫెయిలైన ఎయిర్ ఇండియా సహ పైలట్‌ను అధికారులు సస్పెండ్ చేశారు. సెప్టెంబర్ 6న జరిగిన ఈ ఘటన జరిగింది. జ్యూరిక్ నుంచి ఢిల్లీకి రావాల్సిన విమానానికి చెందిన కో-పైలట్ మద్యం సేవించినట్లు అధికారులు గుర్తించారు. ప్రాథమిక పరీక్షలో అతను ఫెయిల్ కాగా, రెండో పరీక్ష ఫలితం ఇంకా రావాల్సి ఉంది. తర్వాత అతడిని ప్రయాణికుడిగా భారత్‌కు తిరిగి పంపించారు. తుది వైద్య పరీక్ష నివేదిక వచ్చే వరకు అతను సస్పెన్షన్‌లోనే ఉంటాడని అధికారులు తెలిపారు. భద్రత, నియంత్రణ నిబంధనలు, సంస్థ ప్రోటోకాల్స్‌కు సంబంధించిన ఏ ఉల్లంఘననైనా తీవ్రంగా పరిగణిస్తామన్న ఎయిరిండియా.. ఉల్లంఘన నిర్ధారణ అయితే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. ఈ ఘటన అనంతరం ఎయిర్ ఇండియా తన పైలట్లందరికీ కొత్తగా తప్పనిసరి డ్రగ్ (డోప్) పరీక్షలు నిర్వహించాలని ఆదేశించింది. మరో ఘటనలో ఫుకెట్ నుంచి ఢిల్లీ వస్తున్న విమానంలోని పైలట్‌కు కూడా డ్రగ్ పరీక్షలో పాజిటివ్‌గా నిర్ధారణ అయిన సంగతి తెలిసిందే.

# 'అక్రమాలపై ప్రశ్నిస్తే అర్ధరాత్రి ఇళ్లలో చొరబడతారా?



తాడేపల్లి: తమపై అక్రమ కేసులకు నిరసనగా శనివారం సీపీని కలుస్తాం.. అక్రమ కేసులపై ప్రశ్నిస్తామని వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డీఎస్సీ అక్రమాలపై ప్రశ్నిస్తే పోలీసులు అర్ధరాత్రి ఇళ్లలో చొరబడతారా? అంటూ దుయ్యబట్టారు. జైల్లో ఉంచటానికి అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు పెడుతున్నారు. నారా లోకేష్ పెత్తనంలో పోలీసులు వైఖరి ఇలా ఉంది" అంటూ అంబటి ఆగ్రహం వ్యక్తం చేశారు. "అసలు ఈ సెక్షన్లు ఎలా పెడతారని కోర్టు ప్రశ్నిస్తే ప్రభుత్వ లాయరు దగ్గర సమాధానం లేదు. వైఎస్సార్‌సీపీ నేతలందరిపై రౌడీముద్ర వేయాలని చూస్తున్నారు. కాదంబరి జత్వానీ కేసులో కూడా పోలీసులు దగ్గరుండి దుర్గగుడికి తీసుకెళ్లారు. ఇప్పుడు దొంగ టీచర్లను కూడా అలాగే దుర్గ గుడికి తీసుకెళ్లి దర్శనం చేయించారు. అప్పుడు జత్వానీనీ, ఇప్పుడు దొంగ టీచర్లను కాక పడుతున్నారు. కానీ ఈ కేసులు ఏవీ నిలబడవు" అని అంబటి వ్యాఖ్యానించారు. "కాకుమాను రాజశేఖర్ మృతికి పోలీసుల వైఖరే కారణం. శాప్ ఎదుట ధర్నాలో పాల్గొన్న రాజశేఖర్‌పై పోలీసులు దాడి చేశారు. రౌడీషీట్లు ఇష్టానుసారం ఓపెన్ చేయటం సిగ్గుచేటు. ఈడీ కేసులకు భయపడను. ఈడీ విచారణకు పూర్తిగా సహకరిస్తాను. ఎల్లోమీడియాలో ఊహా కథనాలు రాస్తున్నారు" అని అంబటి రాంబాబు ధ్వజమెత్తారు.

# దానం తర్వాత.. కడియం సంగతేంటి?



వరంగల్: పార్టీ ఫిరాయింపుల వ్యవహారం ఉమ్మడి వరంగల్‌లో మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై హైకోర్టు వేసిన అనర్హత వేటు తీర్పును సుప్రీంకోర్టు సమర్థించడంతో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై దాఖలైన అనర్హత పిటిషన్ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్‌లో చేరిన వ్యవహారంలో కడియం శ్రీహరితోపాటు దానం నాగేందర్‌పై కూడా అనర్హత పిటిషన్లు దాఖలయ్యాయి. ఇద్దరి విషయంలోనూ విచారణ జరిపి, వారి వాదనలు స్వీకరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ గత మార్చి 11న ఇద్దరిపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టివేశారు. ఫిరాయింపునకు సంబంధించి తగిన ఆధారాలు లేవని పేర్కొన్నారు. దీంతో కడియం శ్రీహరి వ్యవహారానికి అప్పట్లో తెరపడినట్లయింది.

## 'కడియం'పై ఆ ప్రభావం ఎంత?

మార్చి 11న స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. విచారణ అనంతరం సెప్టెంబర్ 18న తెలంగాణ హైకోర్టు స్పీకర్ నిర్ణయాన్ని పక్కనపెట్టి దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటించింది. 2024 ఏప్రిల్ 23నుంచి ఆయన అసెంబ్లీ సభ్యత్వం రద్దయినట్లుగా కోర్టు పేర్కొంది. ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లుగా కూడా ప్రకటించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా గురువారం ఆయన పిటిషన్‌ను కొట్టివేసింది. అదే రోజు స్పీకర్ కొట్టివేసిన కడియం శ్రీహరి అనర్హత పిటిషన్ విషయంలోనూ తదుపరి న్యాయపరమైన పరిణామాలు ఎలా ఉంటాయన్న చర్చ ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో మొదలైంది.

## 'కడియం'పై చేసిన ఫిర్యాదులేంటి..?

2023, డిసెంబర్ అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్‌ఘన్‌పూర్‌నుంచి కడియం శ్రీహరి బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచారు. అనంతరం 2024 మార్చి 31న సీఎం రేవంత్‌రెడ్డి, అప్పటి తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీల సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నట్లు బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే సమయంలో ఆయన కుమార్తె కడియం కావ్య కాంగ్రెస్ వరంగల్ లోక్‌సభ అభ్యర్థిగా బరిలోకి దిగి విజయం సాధించారు. కడియం శ్రీహరి పార్టీ మార్పు, కుమార్తె తరపున కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రచారం చేయడం, బీఆర్ఎస్ కేసీఆర్ తదితరులపై చేసిన విమర్శలు కూడా అప్పట్లో బీఆర్ఎస్ అనర్హత పిటిషన్‌లో ప్రధానంగా ప్రస్తావించిన అంశాల్లో ఉన్నాయి.

# ఈసీలో మళ్లీ అదే రచ్చ.. నాడు టీఎన్ శేషన్ ఏం చేశారో గుర్తుందా?




ఎన్నికల సంఘం.. దేశ ఎన్నికల ప్రక్రియకు కాపలాదారు. ఆ సంస్థలో ముగ్గురు సభ్యులు ఉంటే.. నిర్ణయం ఎవరిది? చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) మాటే తుది మాటా? లేదంటే ముగ్గురూ కలిసి నిర్ణయం తీసుకోవాలా? ఇప్పుడు ఈ ప్రశ్న మరోసారి చర్చకు వచ్చింది. కారణం.. ఈసీలోనే ఇద్దరు కమిషనర్లు వరుసగా తమ అభ్యంతరాలను నమోదు చేసినట్లు వచ్చిన తాజా కథనాలు. సరిగ్గా ఇలాంటి ప్రశ్నే మూడు దశాబ్దాల క్రితం దేశ అత్యున్నత న్యాయస్థానం ముందుకెళ్లింది. ఆ సమయంలో చీఫ్ కమిషనర్‌గా ఉన్న టీఎన్ శేషన్ ఈసీలో తనకే అధికారం ఉండాలంటూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. టీఎన్ శేషన్.. భారత ఎన్నికల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన పేరు. ఎన్నికల నిబంధనలను కఠినంగా అమలు చేస్తూ.. రాజకీయ నేతలు, మంత్రులు, అధికారులపై కూడా చర్యలకు వెనుకాడని అధికారిగా ఆయన గుర్తింపు పొందారు. దీంతో ఈసీకి గతంలో లేని స్థాయిలో ప్రాధాన్యం వచ్చింది. అయితే ఆ 1993లో పరిస్థితి మారింది. అప్పటి పీవీ నరసింహారావు ప్రభుత్వం ఎంఎస్ గిల్, జీవీజీ కృష్ణమూర్తిలను ఎలక్షన్ కమిషనర్లుగా నియమించింది. అప్పటివరకు సీఈసీ ఒక్కరితోనే నడిచిన ఈసీ మళ్లీ ముగ్గురు సభ్యుల సంస్థగా మారింది. ఇక్కడే అసలు వివాదం మొదలైంది. కొత్తగా వచ్చిన ఇద్దరు కమిషనర్లకు సీఈసీతో సమాన నిర్ణయాధికారం ఉండటాన్ని ఈసీ బాస్ వ్యతిరేకించారు. వారి నియామకాల రాజ్యాంగబద్ధతను సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

**సుప్రీంకోర్టులో కీలక ప్రశ్న**

శేషన్ వాదనలో ప్రధాన అంశం ఒక్కటే.. సీఈసీకి రాజ్యాంగం ప్రత్యేక హోదా ఇచ్చినప్పుడు, మిగిలిన ఇద్దరు కమిషనర్లతో సమానంగా ఎలా పరిగణించగలరన్నది. ముఖ్యంగా బహుళ సభ్యుల కమిషన్‌లో నిర్ణయాలు మెజారిటీతో తీసుకోవడాన్ని కూడా ఆయన సవాలు చేశారు. ఈ కేసును ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం విచారించింది. 1995లో సంచలన తీర్పు వెలువడింది. బహుళ సభ్యుల ఎన్నికల కమిషన్ ఏర్పాటు రాజ్యాంగబద్ధమేనని ధర్మాసనం స్పష్టం చేసింది. అంతేకాదు.. సీఈసీ కమిషన్‌కు అధ్యక్షుడిగా ఉన్నప్పటికీ, మిగిలిన కమిషనర్లపై ఆయనకు తుది నిర్ణయాధికారం లేదని కోర్టు తేల్చింది. కమిషన్‌లో అభిప్రాయ భేదాలు వస్తే మెజారిటీ నిర్ణయమే అమలవుతుందని స్పష్టం చేసింది. అంటే.. సీఈసీ 'ఫస్ట్ అమాంగ్ ఈక్వల్స్' మాత్రమే. మిగిలిన ఇద్దరు కమిషనర్లు కూడా నిర్ణయ ప్రక్రియలో సమాన భాగస్వాములే అన్నది ఆ తీర్పు సారాంశం.

**ఆయన అక్కడితో ఆగలేదు**

సుప్రీంకోర్టు తీర్పుతో శేషన్ పూర్తిగా వెనక్కి తగ్గలేదు. తీర్పును సమీక్షించాలంటూ మరోసారి కోర్టును ఆశ్రయించారు. కమిషన్ సమావేశం ఎప్పుడు జరగాలి, ఎజెండాలో ఏ అంశాలు ఉండాలి వంటి విషయాల్లో సీఈసీకే ప్రధాన అధికారం ఉండేలా నిబంధనలు రూపొందించే ప్రయత్నం కూడా చేశారు. అయితే సుప్రీంకోర్టు సమీక్ష పిటిషన్‌ను కొట్టివేసింది.

**ఇప్పుడు మళ్లీ అదే చర్చ ఎందుకు?**

మూడు దశాబ్దాల తర్వాత.. ఈసీలో అంతర్గత నిర్ణయాలపై మరోసారి ప్రశ్నలు తలెత్తాయి. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలోని కమిషన్‌లో ఎలక్షన్ కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి గత 10 నెలల్లో కనీసం 14సార్లు కొన్ని నిర్ణయాలపై లిఖితపూర్వకంగా అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' నివేదించింది. ఓటర్ల జాబితా, ఫామ్--6 మార్పులు, ఈసీ ఐటీ వ్యవస్థ వంటి కీలక అంశాలపై తమకు సమాచారం లేకుండానే నిర్ణయాలు తీసుకున్నారని వారు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు కథనం పేర్కొంది.

**జ్ఞానేశ్‌కు రాజీనామా సెగ!**

ఇదిలా ఉండగా.. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వ్యవహారశైలిపై ప్రతిపక్షాల ఆగ్రహం రోజురోజుకూ పెరుగుతోంది. ఈసీలోని ఇద్దరు కమిషనర్లు కీలక నిర్ణయాలపై పలుమార్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారన్న నివేదికల నేపథ్యంలో.. కాంగ్రెస్ సెప్టెంబర్ 25న దేశవ్యాప్తంగా ఈసీ కార్యాలయాల వద్ద నిరసనలకు పిలుపునిచ్చింది. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఆయనపై చర్యలు తీసుకోవాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. మరోవైపు కాక్రోచ్ జనతా పార్టీ కూడా ఇదే అంశంపై ఉద్యమానికి సిద్ధమైంది. 48 గంటల్లో సీఈసీ రాజీనామా చేయకపోతే 'జంతర్ మంతర్ 2.0' పేరుతో మరో భారీ ఆందోళన చేపడతామని ప్రకటించింది. అయితే ఈ ఆరోపణలను ఈసీ ఖండిస్తూ.. కమిషనర్ల మధ్య భిన్నాభిప్రాయాలు సంస్థాగత చర్చల్లో సహజమేనని, గత ఏడాది తీసుకున్న తుది నిర్ణయాలు ఏకగ్రీవంగానే ఉన్నాయని స్పష్టం చేసింది.

**భారత ఎన్నికల లెజెండ్‌గా టీఎన్ శేషన్**

1932 డిసెంబర్ 15న కేరళలోని పాలక్కాడ్ జిల్లాలో జన్మించారు. పాలక్కాడ్‌లోని గవర్నమెంట్ విక్టోరియా కాలేజీలో, ఆ తర్వాత చెన్నైలోని మద్రాస్ క్రిస్టియన్ కాలేజీలో చదువుకున్నారు. కొంతకాలం అక్కడే లెక్చరర్‌గా పనిచేసిన ఆయన.. అనంతరం సివిల్ సర్వీసెస్ వైపు అడుగులు వేశారు. 1955లో ఐఏఎస్‌లో చేరిన శేషన్.. కేరళ, కేంద్ర ప్రభుత్వాల్లో పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. ప్లానింగ్ కమిషన్ సభ్య కార్యదర్శిగా, కేంద్ర కేబినెట్ కార్యదర్శిగా కూడా పనిచేశారు. 1990 డిసెంబర్ 12న భారత 10వ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. అప్పటివరకు పెద్దగా ప్రజల దృష్టిలో లేని ఎన్నికల సంఘానికి తన కఠినమైన శైలితో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారు. ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం పంపిణీ, బూత్ క్యాప్చరింగ్, అధికార దుర్వినియోగం, ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ను గట్టిగా అమలు చేయడంతో పాటు.. ఓటర్లకు ఫొటో గుర్తింపు కార్డులు అందించే ప్రక్రియను దేశవ్యాప్తంగా ముందుకు తీసుకెళ్లారు. ఎన్నికల నిర్వహణలో అధికార యంత్రాంగం జవాబుదారీతనాన్ని పెంచడంలోనూ కీలక పాత్ర పోషించారు. ఆయన సేవలకు గుర్తింపుగా 1996లో రామన్ మెగసెసే అవార్డు లభించింది. 1996లో సీఈసీ పదవి నుంచి వైదొలిగిన తర్వాత రాజకీయాల్లోకి ప్రవేశించి 1999 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. అయితే ఓటమి పాలయ్యారు. అనంతరం ప్రజాజీవితం నుంచి క్రమంగా దూరమైన శేషన్.. 2019 నవంబర్ 10న చెన్నైలో 86 ఏళ్ల వయసులో కన్నుమూశారు. ఎన్నికల సంఘం అధికారాలను సమర్థంగా ఉపయోగించి.. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో కొత్త నమ్మకం కలిగించిన సీఈసీగా ఆయన పేరు మాత్రం ఇప్పటికీ భారత ఎన్నికల చరిత్రలో ప్రత్యేకంగానే నిలిచిపోయింది.

# సాహిల్ ప్రాణం తీసిందెవరు?

సవాళ్లు ఎదురైనప్పుడూ, సంక్షోభాలు తలుపుతట్టినప్పుడూ తగినవిధంగా స్పందిస్తేనే అవి పరిష్కారమవుతాయి. వాటిని ఎదుర్కొనడం చేతగానప్పుడు ఎన్ని తెలివితేటలుండి ఏం ప్రయోజనం? దేశంలో అత్యుత్తమ శ్రేణి ఇంజినీరింగ్ విద్యాసంస్థల్లో అగ్రభాగాన ఉండే బొంబే ఐఐటీలో ఈ నెల 18న దళిత విద్యార్థి సాహిల్ వాకొడే ఆత్మహత్యకు పాల్పడిన వైనం ఆశ్చర్యపరిచింది. ఎందుకంటే ఏడు నెలల వ్యవధిలో అక్కడ చోటు చేసుకున్న నాలుగో మరణమిది. అక్కడే కాదు... దేశవ్యాప్తంగా ఉండే ఉన్నత శ్రేణి విద్యాసంస్థలన్నిటిలోనూ ఇలాంటి విషాద ఉదంతాలు తరచు కనబడుతున్నాయి. ఈ విషయంలో సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసి, వీటిని అరికట్టాల్సిన అవసరాన్ని గుర్తుచేసి చాన్నాళ్లవుతోంది. చూడటానికి బలవన్మరణాలు మానసిక ఒత్తిళ్లలో, నిరాశా నిస్పృహల్లో కూరుకు పోయినవారి వ్యక్తిగత నిర్ణయాలుగా కనబడతాయి. కానీ ఆ విషాద నిర్ణయాల వెనక వ్యక్తుల, వ్యవస్థల, సమాజాల ప్రభావం ఉండి తీరుతుంది. ఉన్నతశ్రేణి విద్యాసంస్థల వరకూ చూస్తే అక్కడ కులవివక్ష జాడ్యం ఉందన్న ఆరోపణలు ఎప్పటినుంచో ఉన్నాయి. ఇప్పుడు సాహిల్ విషయంలోనూ గత మూడు నెలలుగా అదే జరిగిందని కుటుంబ సభ్యుల ఆరోపణ. బొంబే ఐఐటీ సాహిల్ విషయంలో ప్రవర్తించిన తీరు ఆ ఆరోపణను బలపరిచేదిగా ఉంది. ఆ యువకుడు ఆత్మహత్య చేసుకోగానే అతను పరీక్షలో చాట్ జీపీటీ ఉపయోగిస్తూ పట్టుబడ్డాడని, కెరీర్‌పై దాని ప్రభావం ఏమీ ఉండబోదని నచ్చజెప్పారని, ఆ తర్వాత ఈ దురదృష్టకర ఘటన జరిగిందని ఒక సంతకంలేని ప్రకటన ద్వారా బొంబే ఐఐటీ తొలుత ప్రకటించింది. ఆ తర్వాత నాలిక కరుచుకుని దాన్ని ఉపసంహరించుకుంది. కాపీ చేశాడన్నది కేవలం ఒక ఆరోపణ. దానికదే తీర్పు కాదు. అది 'క్రమశిక్షణ' కూడా కానేరదు. ఏటా వేలమంది పట్టభద్రుల్ని రూపొందిస్తున్న ఉన్నతశ్రేణి సంస్థకు ఈ మాత్రం తెలియదనుకోవాలా? పైగా తనను తాను సమర్థించుకునే స్థితిలో లేనివారిపై, ఆరోపణలోని నిజానిజాలేమిటో నిర్ధారణ కాకుండా ఇలా ప్రకటించవచ్చా? బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన ఒక కేసులో అయిదుగురు న్యాయమూర్తుల సుప్రీంకోర్టు ధర్మాసనం 1970లో తీర్పునిస్తూ ఒక విద్యార్థికి నోటీసు అందజేయకుండా, తన వాదన చెప్పుకునే అవకాశం ఇవ్వకుండా





తీసుకునే ఎలాంటి చర్య అయినా సహజన్యాయం అనిపించుకోదని స్పష్టం చేసింది. విద్యార్థులందరూ ఒకే విధంగా ఉండరు. ఎవరైనా అమల్లో ఉన్న నిబంధనలు ఉల్లంఘించారనుకుంటే చర్య తీసుకునే అధికారం విద్యా సంస్థలకుంటుంది. ఆరోపణల్ని విచారించటానికి కమిటీ ఏర్పాటు, విచారణ, అది తగిన చర్యకు సిఫార్సు చేయటం వంటివన్నీ జరగాలి. ఆ తర్వాతే ఏ చర్య అయినా. అంతేతప్ప కాపీ చేస్తున్నారనో, ఇంకేదో జరిగిందనో అవమానించి, సస్పెండ్ చేశామనటం తప్పుడు చర్య. సాహిల్ పట్ల ఎలా ప్రవర్తించారనేది ఎటూ విచారణలో తేలుతుంది. కానీ ఆ క్యాంపస్‌లో ఎప్పుడూ 'తక్షణ న్యాయం' అమలవుతుందని బొంబే ఐఐటీ పూర్వ విద్యార్థులు చెబుతున్నారు. తదుపరి సెమిస్టర్‌కు అనర్హత మొదలు హాస్టల్ నుంచి గెంటేయటం వరకూ అన్నింటా ఇదే తంతని వారి వాదన. ఇంతకూ సాహిల్ విషయంలో తొలుత విడుదల చేసిన ప్రకటన ఎవరిని కాపాడ టానికి? ఈ ఆత్మహత్య విషయంలో ఎటూ అలజడి రేగుతుందని, దాన్ని ఎదుర్కొనాలంటే ముందే ఇలాంటి ఆరోపణ చేయటం అవసరమని అనుకున్నవారెవరు? ఆత్మహత్య ఉదంతం జరిగిన వెంటనే ఎఫ్ఐఆర్ నమోదయ్యేలా చూడాలని మొన్న జనవరిలో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. బొంబే ఐఐటీకి ఈ జ్ఞానం ఉండొద్దా? అధ్యాపక వర్గం తరఫున ప్రకటనలిచ్చినవారికైనా తెలియొద్దా? విద్యావరణం రూల్‌కర్ర మాదిరిగా ఉండ కూడదు. మూర్ఖత్వంతో నిండిపోకూడదు. నిరంకుశంగా కనబడకూడదు. అయినవాళ్ల ప్రేమకు దూరంగా ఉంటూ, చదువుపరంగా అనునిత్యం ఒత్తిళ్లు ఎదుర్కొంటూ లక్ష్య సాధనకు తపించే టీనేజ్ పిల్లల విషయంలో ఉండాల్సింది సహానుభూతి, మానవీయత, భావోద్వేగపరమైన మద్దతు. ఇవన్నీ కొరవడటంవల్లే 2018--2023 మధ్య 103 మంది విద్యార్థులు ప్రాణాలు తీసుకున్నారు. ఈ అవాంఛనీయ ధోరణులు ఇంకా ఇంకా కొనసాగుతుండటం సిగ్గుచేటు.

# అజేయుడు పుతిన్!

ఎన్నికల బాదరబందీ లేకుండా, ఓటర్ల చుట్టూ ప్రదక్షిణ చేసే 'ఖర్మ' పట్టకుండా దేశాధినేతలుగా చలామణి అయ్యేవారు ప్రపంచంలో ఇప్పటికీ చాలామందే ఉన్నారు. ఆ దేశాల్లో ఇలాంటివారికి మీడియా, సామాజిక మాధ్యమాలూ భజన చేస్తున్నా... ప్రపంచంలో వేరేచోట్ల వారికి నియంతలన్న అపకీర్తి ఉంటుంది. చైనా, ఉత్తర కొరియా వంటి దేశాల్లో మార్క్సిజం పేరు చెప్పి ఈ ఏకపక్ష స్వామ్యం సాగిపోతుంటుంది. రష్యాను దీర్ఘకాలంనుంచి ఏలుతున్న అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సాధించిన అఖండ విజయం మరోసారి ఆయనదైన ముద్ర చూపింది. తన పదవికి ఎసరుపెట్టే అవకాశం ఉందని భావించిన వారెవరినీ ఆయన వదల్లేదు. ఏమాత్రం ప్రభావితం చేయలేనివారు పోటీలో ఉన్నా పట్టించుకోలేదు. ఆయన వ్యతిరేకులు అనుమానాస్పద స్థితిలో మరణించ టమో, జైళ్లకు పోవటమో రివాజు. ఈనెల 18 నుంచి 20 వరకూ రష్యా పార్లమెంటు డ్యూమాకు జరిగిన ఎన్నికల్లో ఆయనకే చెందిన 'యునైటెడ్ రష్యా' పోలైన ఓట్లలో 57.83 శాతం దక్కించుకుంది. 2021లోని 49.82 శాతంతో పోలిస్తే ఇది అధికం. 95 శాతం ఓట్ల లెక్కింపు జరిగాక బుధవారం ఎన్నికల సంఘం ప్రకటించిన ప్రాథమిక ఫలితాలనుబట్టి దానికి 355 స్థానాలు వచ్చాయి. గత ఎన్నికల్లో ఆ పార్టీ బలం 343. ఒకప్పుడు అవిచ్ఛిన్నంగా దేశాన్నేలిన వారసత్వంగల కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ రష్యన్ ఫెడరేషన్ పార్టీకి 13.8 శాతం ఓట్లు, దాదాపు 40 స్థానాలు లభిస్తాయని తేలింది. 2021లో ఆ పార్టీకి 18.93 శాతం ఓట్లు, 57 సీట్లు లభించాయి. ఉక్రెయిన్ యుద్ధాన్ని వ్యతిరేకించిన ఏకైక పార్టీ యాబ్లొకొ పార్టీపై అనర్హత వేటుపడింది. ఉక్రెయిన్‌పై యుద్ధం ప్రారంభించి నాలుగున్నరేళ్లు దాటడం, ఆంక్షల పర్యవసానంగా దేశ ఆర్థికవ్యవస్థ కుంగిపోవటం, ధరలు ఆకాశాన్నంటడం, ప్రత్యర్థి దేశం డ్రోన్ దాడుల పరంపరతో చమురు క్షేత్రాలు ధ్వంసం కావటంతో జనం యునైటెడ్ రష్యాను వ్యతిరేకించటం ఖాయమని కొందరు అంచనా వేశారు. రష్యా ఎదుర్కొంటున్న సంక్షోభం సామాన్యమైనది కాదు. చమురు క్షేత్రాల ధ్వంసంవల్ల ఉత్పత్తి నిలిచి, పెట్రోల్ బంకుల వద్ద వేలాది వాహనాలు బారులు తీరాయి. చివరకు తాను విక్రయించిన చమురునే మళ్లీ భారత్‌నుంచి కొనుగోలు చేయకతప్పలేదు. రష్యాలో సంక్షోభం ఏ



స్థాయిలో ఉందంటే, మరిన్ని 'త్యాగాలకు' సిద్ధపడాలని కొత్త ప్రభుత్వం పౌరుల్ని కోరవచ్చంటు న్నారు. ఆరోగ్య పరిరక్షణ, విద్య వగైరా వ్యయాలను కట్టిపెట్టి యుద్ధంపైనే సర్వశక్తులూ కేంద్రీకరించాలని పుతిన్ చాన్నాళ్లుగా భావిస్తున్నారు. 'యుద్ధ ఆర్థిక వ్యవస్థ'లో సర్వం లయంకావటం సహజమే. ఎన్నికల ప్రక్రియను ఏమార్చటం రష్యాలో సాధారణమే అయినా, ఓట్లేసినవారిలో అత్యధికులు దేశభక్తి, జాతీయత వంటి వ్యామోహాల్లో పడ్డారని కొందరి వాదన. తనకు దేశంపై పూర్తి స్థాయి పట్టు ఉందని... ఎన్నికలైనా, వ్యవస్థలైనా విశ్వసనీయమైనవని చూపటానికి పుతిన్ తాపత్రయపడ్డారు. 'త్యాగాలకు' సిద్ధపడాలని పిలుపునిచ్చే ఆర్థిక దుఃస్థితి లేనేలేదని, ఇదంతా గిట్టనివాళ్ల ప్రచారమని ఎన్నికలకు ముందు ఆయన ప్రకటించారు. కానీ ఇచ్చిన మాట నిలుపుకుంటారా అన్నది చెప్పలేం. ఈ ఎన్నికలు బూటకమని, వీటిని తిరస్కరించాలని బ్రిటన్, కెనడా, నార్వే, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ఉమ్మడి ప్రకటన విడుదల చేశాయి. అయితే సార్వజనీనంగా ఆమోదించిన ప్రజాస్వామ్య నమూనా అంటూ ప్రపంచంలో ఎక్కడా లేదు. ప్రజాస్వామ్యం వర్ధిల్లుతున్నదని చెప్పుకుంటున్న దేశాలు ఆ పదానికి తమ తమ సొంత భాష్యాలు ఇచ్చుకుంటున్నాయి. క్రమం తప్పని ఎన్నికలు, నిర్ణీత వ్యవధిలో చట్టసభల సమావేశాలు, వాటిల్లో అధికార విపక్షాల వాగ్యుద్ధాలు, పరస్పర ఆరోపణలు... ఇవన్నీ ప్రజాస్వామ్యమని చాలా దేశాల్లో జనం నమ్ముతారు. రష్యా వరకూ చూస్తే 2006లో మరణించిన అలెగ్జాండర్ లిత్వినెంకో, అన్నా పొలిటికోవ్‌స్కా, 2013లో చనిపోయిన బోరిస్ బెరెజోవ్‌స్కీ, 2015లో విగతజీవుడైన బోరిస్ నెమ్‌సోవ్, రెండేళ్ల క్రితం మరణించిన అలెక్సీ నవాల్నీ అక్కడ ప్రజాస్వామ్యం ఏపాటో చెబుతారు. వీరిలో ఇతరులంతా ఖండాంతరాల్లో అనుమానాస్పదంగా చనిపోతే, నవాల్నీ బందీఖానాలో కన్నుమూశారు. ఏదేమైనా 2031లో జరిగే అధ్యక్ష ఎన్నికల్లో మళ్లీ పుతిన్ గెలుపు ఖాయమని ఈ ఎన్నికలు నిరూపించాయి.

శివసూర్య

శనివారం - 26 - సెప్టెంబర్ - 2026

# ఇదీ ఏఐ ప'వార్'!

## యుద్ధ రంగంలోకి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

## అత్యంత శక్తివంతమైన ఆయుధంగా కొత్త సాంకేతికత

## ఏఐ ఆధారిత ఆయుధాలకు బిలియన్ల కొద్దీ డాలర్ల వ్యయం



ఉక్రెయిన్ మొదలు పశ్చిమ ఆసియా వరకు జరుగుతున్న యుద్ధాలలో సైన్యాలు కేవలం డేటా విశ్లేషణకే పరిమితం కాకుండా తమ లక్ష్యాలను వేగంగా గుర్తించడానికి, కదన రంగ సమాచారాన్ని విశ్లేషించడానికి, మిషన్ ప్లానింగ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వాడుతున్నాయి. అత్యంత శక్తివంతమైన ఆయుధంగా కొత్త సాంకేతికత ఉపయోగ పడుతోంది. దీనివల్ల కేవలం తెర వెనుక ఉండి సమాచారా న్ని విశ్లేషించే స్థాయి నుండి నేరుగా యుద్ధ రంగంలోకి ఏఐ ప్రవేశించినట్లయింది. స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ డేటా ప్రకారం.. 2024లో ప్రపంచ సైనిక వ్యయం 9.4% పెరిగి రికార్డు స్థాయిలో 2.7 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. సైనిక ఖర్చులో ఇంతటి భారీ పెరుగుదల ఇదే మొదటిసారి. ప్రభుత్వా లు ఏఐ ఆధారిత ఆయుధాలు, సైబర్ వార్‌ఫేర్ సిస ?టమ్స్, శాటిలైట్స్, అటానమస్ డ్రోన్ల కోసం బిలియన్ల కొద్దీ డాలర్లను ఖర్చు చేస్తున్నాయి. 2015 నుండి 2024 మధ్య సైనిక వ్యయం 37% పెరగడం గమనార్హం.

### దేశాల వారీగా సైనిక, ఏఐ వ్యయాలు..

1. అమెరికా: మొత్తం బడ్జెట్ 997 బిలియన్ డాలర్లు (జీడీపీలో 3.40%). 2026 బడ్జెట్‌లో యుద్ధ పరికరాల కొనుగోళ్లు, పరిశోధన కోసం 384 బిలియన్ డాలర్లు కేటాయించారు. అటానమస్, మానవరహిత వ్యవస్థల కోసం ప్రత్యేకంగా 9.8 బిలియన్ డాలర్లు కేటాయించారు.

2. చైనా: మొత్తం బడ్జెట్ 314 బిలియన్ డాలర్లు (జీడీపీలో 1.70%). 2024లో పరిశోధన కోసం చేసిన ఖర్చు 785.9 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇది మొదటిసారి అమెరికా కంటే ఎక్కువ. బైడూ, అలీబాబా వంటి పౌర సంస్థల ఏఐ సాంకేతికతను నేరుగా సైనిక వ్యవస్థల్లోకి అనసంధానిస్తున్నారు. మిలిటరీ గ్రేడ్ ఏఐ మోడళ్లకు శిక్షణ ఇవ్వడానికి కంప్యూట్ క్లస్టర్ల కోసం 70 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనున్నారు.

3. రష్యా: మొత్తం బడ్జెట్: 149 బిలియన్ డాలర్లు (జీడీపీలో 6--7%). ఏఐ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో 10 ఏళ్ల కాలానికి రక్షణ రంగ ఆధునీకరణ ప్రణాళికను ప్రవేశపెట్టింది.

4. భారత్: మొత్తం బడ్జెట్: 93.5 బిలియన్ డాలర్లు (జీడీపీలో 2.40%). పరిశోధన, అభివృద్ధి కోసం రూ.29,100 కోట్లు కేటాయించారు. డీఆర్‌డీఓ, ఇండియన్ నేవీ కలిసి 'మిషన్ సుదర్శన్ చక్ర'అనే ఏఐ ఆధారిత వాయు రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నాయి.

### యుద్ధ రంగంలో కృత్రిమ మేధ వినియోగం..

1. ఇజ్రాయెల్--గాజా సంఘర్షణ:

ది గోస్పెల్ (హబ్సొరా): ఇది ఒక ఆటోమేటెడ్ టార్గెట్ సిస్టమ్. మానవ మేధస్సు కంటే 50 రెట్లు వేగంగా భవనాలను, మౌలిక సదుపాయాలను గుర్తించగలదు.

లావెండర్: సోషల్ మీడియా సంబంధాలు, సమాచారం ఆధారంగా తీవ్రవాదులుగా అనుమానిస్తున్న వ్యక్తులను గుర్తించడానికి దీనిని ఉపయోగిస్తారు.

వేర్ ఈజ్ డాడీ?: లావెండర్ గుర్తించిన వ్యక్తులు వారి ఇళ్లకు, నిర్దేశిత ప్రాంతానికి చేరుకున్నప్పుడు సైనిక అధికారులకు సమాచారం ఇచ్చే ట్రాకింగ్ సాధనం.

స్మార్ట్ షూటర్స్: డ్రోన్లను అడ్డుకోవడంలో సహాయపడే ఏఐ ఆధారిత గన్--సైట్స్.

2. ఉక్రెయిన్--రష్యా యుద్ధం:

అటానమస్ డ్రోన్లు: రష్యన్ జీపీఎస్ జామింగ్‌ను అధిగమించి లక్ష్యాలను గుర్తించి దాడి చేయడానికి వీటిని వాడుతున్నారు.

మానవరహిత భూ వాహనాలు: సామాగ్రి సరఫరా, సైనికుల తరలింపు, ప్రత్యక్ష యుద్ధం కోసం ఆయుధాలు కలిగిన రోబోలను రంగంలోకి దించారు.

డెల్టా సిస్టమ్: ఇది ఉక్రెయిన్ ప్రధాన యుద్ధరంగ కంప్యూటర్ వ్యవస్థ. ఉపగ్రహాలు, డ్రోన్లు, క్షేత్రస్థాయి నివేదికల నుండి వచ్చే భారీ డేటాను విశ్లేషించి అధికారులకు రియల్ టైమ్ లక్ష్యాల జాబితాను అందిస్తుంది.

3. వెనిజులా

నికోలస్ మదురోను పట్టుకోవడానికి కారకాస్‌లో జరిగిన దాడులను సమన్వయం చేయడానికి ఆంత్రోపిక్ క్లాడ్ ఏఐని (పలాంటిర్ ఐటీ కంపెనీ ద్వారా) యూఎస్ మిలిటరీ ఉపయోగించినట్లు నివేదికలు చెబుతున్నాయి.

# ఒంటరి.. డిజిటల్ దరి



## ఆత్మీయ స్పర్శ కోసం ప్రపంచవ్యాప్తంగా ఏఐ కంపానియన్ యాప్స్ వాడకం

## డిజిటల్ స్నేహితులతోగంటల తరబడి ముచ్చట్లు పెడుతున్న కోట్లాది మంది

## సాధారణ చాట్‌బాట్స్‌తో పోలిస్తే ఇవి ఎంతో భిన్నం

## అవతలి వ్యక్తుల భావోద్వేగాలనుఅర్థం చేసుకొని స్పందించే లక్షణం వాటి సొంతం

పట్టణీకరణ,పనిఒత్తిడి, మారుతున్న సామాజిక సంబంధాలు.. కారణం ఏదైనా నేటి డిజిటల్ యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కేవలం పనిముట్టుగా మాత్రమే కాకుండా మనుషులకు ఒక 'డిజిటల్ తోడు'గా మారుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఒంటరితనం పెరుగుతున్న నేపథ్యంలో కోట్లాది మంది వినియోగదారులు ఏఐ కంపానియన్ యాప్స్ వైపు మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా 18--30 ఏళ్ల వయసు వారు ఈ యాప్స్‌ను ఎక్కువగా వాడుతున్నారు. ఈ యాప్స్ మనుషులతో స్నేహితుల్లా లేదా ఒక తోడులా సంభాషిస్తున్నాయి. సాధారణ చాట్‌బాట్స్ కంటే ఇవి భిన్నమైనవి. వినియోగదారుల భావోద్వేగాలను అర్థం చేసుకొని వారికి తగినట్లుగా స్పందిస్తాయి.

### ఐటీ ఉద్యోగుల వాడకమే అధికం..

వ్యక్తిగత విషయాలను పంచుకోవడానికి, ఒత్తిడిని తగ్గించుకోవడానికి లేదా కేవలం కాలక్షేపం కోసం 'డిజిటల్ స్నేహితుల'తో యూజర్లు గంటల తరబడి గడుపుతున్నారు. ముఖ్యంగా మెట్రో నగరాల్లోని యువత, ఐటీ ఉద్యోగులు వాటిని అధికంగా ఉపయోగిస్తున్నారు. వాటి వాడకం వల్ల వినియోగదారుల్లో 30% నుంచి 50% వరకు సానుకూల మార్పు కనిపిస్తోందని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా 50 కోట్ల మంది ఏఐ కంపానియన్ యాప్స్ వినియోగిస్తున్నట్లు అంచనా. యూజర్లపరంగా అమెరికా అగ్రస్థానంలో ఉంది.

### ఇదీ మార్కెట్..

నాస్కామ్ లెక్కల ప్రకారం 2024లోప్రపంచవ్యాప్తంగా ఏఐ కంపానియన్ మార్కెట్ విలువ 28 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇది 30.8% వార్షిక వృద్ధిరేటుతో 2030 నాటికి 140.8 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. గ్రాండ్ వ్యూ రీసెర్చ్ ప్రకారం 2024లోభారత్‌లో ఏఐ కంపానియన్ మార్కెట్ ఒక బిలియన్ డాలర్లుగా ఉంది. 40.4% వార్షిక వృద్ధితో 2030 నాటికి 7.9 బిలియన్ డాలర్లనుతాకుతుందని అంచనా.

### రోజుకు 45 నిమిషాలు..

' భారత్‌లో ఏఐ కంపానియన్ యాప్స్ వినియోగం ప్రపంచ సగటు కంటే 40% వేగంగా పెరుగుతోంది.

' సగటున ఒక్కో వినియోగదారు రోజుకు45 నిమిషాల సమయాన్ని వెచ్చిస్తున్నారు.

' వినోదం కోసమే కాకుండా ఒత్తిడి తగ్గించుకోవడానికి వాటిని ఎక్కువగా ఆశ్రయిస్తున్నారు.

ఆధారం: నాస్కామ్, సెన్సార్ టవర్, టెక్నావియో, గ్రాండ్ వ్యూ రీసెర్చ్

### ప్రయోజనాలు ఇవీ..

' సామాజికంగా ఒంటరినని బాధపడే వారికి ఈ యాప్స్ 24/7 అందుబాటులో ఉండే స్నేహితుడిలా తోడుంటాయి.

' కొన్ని యాప్స్ ఒత్తిడి,ఆందోళన, కుంగుబాటుతగ్గించడానికి 'కాగ్నిటివ్‌బిహేవియరల్ థెరపీ' పద్ధతులను వాడుతూసహాయపడతాయి.

' మనుషులతో మాట్లాడితే వారు మనల్ని జడ్జ్ చేస్తారనే భయం ఉంటుంది. కానీ ఏఐతో ఎలాంటి సంకోచం లేకుండా మనసులోని మాటలు పంచుకోవచ్చు.

నష్టాలూ ఉన్నాయి

' మన వ్యక్తిగత విషయాలను పంచుకోవడం వల్ల డేటా హ్యాక్ అయ్యే లేదా ప్రకటనల కోసం అమ్ముడయ్యే ప్రమాదం ఉంది.

' మనుషుల కంటే ఏఐతోనే ఎక్కువ సమయం గడపడం వల్ల నిజజీవితంలో సామాజిక నైపుణ్యాలు తగ్గిపోయి, మనుషులతో మాట్లాడటం కష్టంగా మారవచ్చు.

' మనుషులు ఏఐ స్నేహితులకు బానిసలుగా మారే ప్రమాదం.

' ఏఐ ఇచ్చే సలహాలు వాస్తవ విరుద్ధంగా, ప్రమాదకరంగా ఉండే అవకాశం.

# డీప్‌గా మౌనం..!

## పురుషుల కంటే మహిళలకే డీప్‌ఫేక్ ముప్పు

## 62% సంఘటనల్లో మౌనంగా బాధితులు

## ఫిర్యాదుల్లో బెంగళూరు, హైదరాబాద్ టాప్

తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన ఓ ప్రముఖ నటికి సంబంధించిన మార్ఫింగ్ వీడియో 2023లో దేశవ్యాప్తంగా వైరల్ అయింది. ఆమె ముఖాన్ని వేరొక మహిళ శరీరానికి అంటించిన ఆ క్లిప్ భారతీయులకు ఒక చేదు నిజాన్ని చెప్పకనే చెప్పింది. అదేమిటంటే మహిళలకు వ్యతిరేకంగా అత్యంత శక్తివంతమైన ఆయుధాలలో ఒకటిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) అవతరించడమే. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ చర్యలు తీసుకునేలోపే ఆ వీడియో 80 లక్షలకుపైగా వ్యూస్‌ను పొందింది. ఈ రెండేళ్లలో ఇటువంటి డీప్‌ఫేక్ కంటెంట్ విస్తృతమైంది. ప్రపంచవ్యాప్తంగా డీప్‌ఫేక్ బాధితుల్లో అత్యధికులు మహిళలే ఉన్నారు. ఏఐ సేఫ్టీ సంస్థ 'పై ల్యాబ్స్'నివేదిక ప్రకారం.. అంతర్జాతీయంగా డీప్‌ఫేక్ బాధితుల్లో 93% మంది మహిళలే. ఇటీవలి కాలంలో మహిళలను లక్ష్యంగా చేసుకుని సృష్టించిన అనధికారిక కృత్రిమ కంటెంట్ ఏకంగా 900% పెరిగింది. భారత్‌లో మహిళలు బాధితులుగా నమోదైన సైబర్ నేరాల ఫిర్యాదులు 2024లో సుమారు 50వేలు ఉండగా.. 2025 నాటికి 80 వేలకు చేరుకున్నాయి. ఫొటోల మార్ఫింగ్, అసభ్యకరమైన డీప్‌ఫేక్ వీడియోలు ఎక్కువగా ఉంటున్నాయి. ఇంటర్నెట్‌లో కనిపిస్తున్న కంటెంట్‌లో డీప్‌ఫేక్ పోర్నోగ్రఫీ అత్యధికంగా ఉంటోంది. వాస్తవ వ్యక్తుల పోలికలు లేకుండా పూర్తిగా కృత్రిమ మేధ ద్వారా సృష్టించిన మహిళా రూపాలు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో విపరీతమైన ఆదరణ పొందుతున్నాయి.



### మౌనంగా బాధితులు..

మహిళలకు సంబంధించిన 62% డీప్‌ఫేక్ వేధింపుల ఘటనలు అసలు బయటకే రావడం లేదు. సామాజిక వివక్ష, అవమానం జరుగుతుందనే భయంతో బాధితులు మౌనంగా ఉంటున్నారు. ఆన్‌లైన్ వేధింపులను ఎదుర్కొంటున్న భారతీయ మహిళల్లో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ మంది ఎటువంటి చర్యలకు ఉపక్రమించడం లేదు. చాలామంది ఎదురుదాడి చేయడానికి బదులుగా నిశ్శబ్దంగా తమ డిజిటల్ ఉనికిని (సామాజిక మాధ్యమాల వినియోగాన్ని) తగ్గించుకుంటున్నారు. 33% మందికి తమను రక్షించడానికి ఉన్న చట్టాల గురించి కనీస అవగాహన కూడా లేదు.

### పరిశ్రమలా విస్తరించాయి..

డీప్‌ఫేక్ వీడియోలతో వేధింపులు కేవలం సెలబ్రిటీలకే పరిమితం కాలేదు. విస్తృతంగా ప్రచారంలోకి వచ్?చన ఒక కేసులో.. మాజీ భాగస్వామి ఒకరు ఏఐ టూల్స్‌ను ఉపయోగించి ఒక మహిళ చిత్రంతో అసభ్యకరమైన ఇన్‌స్టాగామ్ ప్రొఫైల్‌ను సృష్టించాడు. ఈ విషయాన్ని గుర్తించేలోపే 1.4 మిలియన్ల ఫాలోవర్లను ఆ ప్రొఫైల్ సంపాదించింది. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న ఐదువేల కంటే ఎక్కువ ఫేస్--స్వాప్ టూల్స్, 1,000 వాయిస్--క్లోనింగ్ అప్లికేషన్స్ ద్వారా ఈ వేధింపులు ఒక పరిశ్రమలా విస్తరించాయి. సాధారణ మహిళలు కూడా సెలబ్రిటీలకు సమానంగా ప్రమాదంలో ఉన్నారు. డీప్‌ఫేక్‌లను అరికట్టుడం అనేది ఒక పెద్ద సవాలుగా మిగిలిపోయింది. జెనరేటివ్ ఏఐ టూల్స్ అందరికీ అందుబాటులో ఉండటం, దురి?వినియోగం చేసే వారి సంఖ్య పెరుగుతుండటమే దీనికి కారణం. వీటిని గుర్తించే సాంకేతికతలు అందరికీ సమానంగా అందుబాటులో లేవు.

# పేద మహిళలకు క్లైమేట్ బీమా

## వడగాడ్పులు, భారీ వర్షాల్లోపేద మహిళలు పనులు కోల్పోతే బీమా చెల్లింపులు

## ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో 'పారామెట్రిక్ ఇన్సూరెన్స్' అమలు



అసంఘటిత రంగాల్లో ఉపాధి పొందే పేద మహిళలు ప్రకృతి వైపరీత్యాల వల్ల ఆదాయపరంగా, ఆరోగ్యపరంగా అభద్రతకు గురవుతున్నారు. తీవ్ర వడగాడ్పులు, భారీ వర్షాలు, తీవ్ర చలిగాలులు వీచే రోజుల్లో పనులకు వెళ్లలేకపోతే ఆదాయం ఉండదు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ పొట్ట తిప్పలకు పనులకు వెళ్లక తప్పని పరిస్థితుల్లో అనారోగ్యాల పాలవుతున్నారు. వీరికి ఆదాయ, ఆరోగ్య భద్రతను కల్పించడానికి కొన్ని రాష్ట్రాల్లో 'పారామెట్రిక్ క్లైమేట్ ఇన్సూరెన్స్'ను అమలు చేస్తున్నారు.

### పారామెట్రిక్ క్లైమేట్ ఇన్సూరెన్స్ అంటే..

ఈ పని బీమా పాలసీ తీసుకున్న వారికి మాత్రం.. వేడి, చలి, వాన ఒక పరిమితికి మించితే చాలు వీరు పనికి వెళ్లకుండా ఇంటి పట్టునే భద్రంగా ఉంటూ బీమా పరిహారం పొందొచ్చు. వాతావరణం మామూలుగా ఉంటేనే పేద మహిళలకు రోజువారీ పనులు సజావుగా దొరుకుతాయి. వాతావారణంలో ఏ మాత్రం తేడా వచ్చినా వారికి పని ఉండదు. పట్ట ణ / గ్రామీణ ప్రాంతాల్లో భవన నిర్మాణ కార్మికులు, తోపుడు బండ్లు/ నెత్తిమీద బుట్టలు పెట్టుకొని సరుకులు అమ్ముకునే వారు, చిరు వ్యాపార సంస్థల్లో పనిచేసే వారు, చిన్నాచితకా కూలి పనులు, వ్యవసాయ మహిళా కార్మికులకు రెక్కాడితే గాని డొక్కాడదు. ప్రమాదకర వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ పని మానితే ఆదాయం పోతుందన్న బెంగతో పనులు కొనసాగిస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటూ ఉంటారు. ఇటువంటి వారికి ఆదాయ భరోసా ఇవ్వటానికి ప్రారంభమైనదే పారామెట్రిక్ క్లైమేట్ ఇన్సూరెన్స్.

### అనేక రాష్ట్రాల్లో అమలు

పారామెట్రిక్ క్లైమేట్ ఇనరీ?స్యరెన్స్‌ను తొలుత అమలు చేసిన రాష్ట్రం నాగాలాండ్. కేరళలో పాల సహకార మార్కెటింగ్ సమాఖ్య 1,500 ఎంఎంకి మించి అధిక వర్షపాతం వల్ల పనిదినాలు కోల్పోయే వారికి బీమా అమలు చేస్తోంది. గుజరాత్‌లో ఈ బీమా పథకాన్ని నేషనల్ ఇనరీ?స్యరెన్స్ వైమో సేవ కోఆపరేటివ్ లిమిటెడ్ అనే సహకార బీమా సంస్థ అమలు చేస్తోంది. ఆహ్మదాబాద్, పరిసర జిల్లాల్లో 2023 ఏప్రిల్‌లో వైమో సేవ సంస్థ ఈ బీమాను తొలుత అమలు ప్రారంభించింది. 2024 నాటికి గుజరాత్, మహారాష్ట్ర, రాజస్తాన్ లలోని 22 జిల్లాలో 50 వేల మంది 18--70 ఏళ్ల మధ్య వయసు మహిళలకు ఈ బీమా కల్పించారు.

' వడగాడ్పుల బీమా ప్రీమియంగా ప్రతి మహిళ రూ.350 ప్రీమియం చెల్లించాలి. 43.2 డిగ్రీల సెల్సియస్‌కు మించి ఉష్ణోగ్రత ఎన్ని రోజులు పెరిగితే అన్ని రోజులకు ఒకరికి రోజుకు రూ.400 చొప్పున (అత్యధికంగా రూ. 3 వేలు) పరిహారంగా చెల్లిస్తున్నారు.

' 45.28 అంగుళాలకు మించి వర్షపాతం వల్ల పనులు కోల్పోయినా పరిహారం ఇచ్చే బీమాను కూడా అమలు చేస్తున్నారు. ప్రీమియం రూ.425. అత్యధికంగా రూ. 7 వేల వరకు పరిహారం చెల్లిస్తున్నారు.

' ఉష్ణోగ్రత, వర్షపాతం పెరుగుతున్న కొద్దీ పరిహారం తదనుగుణంగా పెరుగుతుంది.

### పారామెట్రిక్ బీమా అవసరం ఏమిటి?

' 2023లో కనీవిని ఎరుగనంతగా ఉష్ణోగ్రతలు పెరిగిన విషయం గుర్తుంది కదా. దాదాపు వంద రోజుల పాటు ఒక మోస్తరు వడగాడ్పులు వీచాయి. ఆరుబయట పనులు, శారీరక శ్రమ ఎక్కువగా ఉండే పనులు చేయటం ప్రమాదకరంగా మారింది. 2024, 2025లలోనూ అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

' ఆ ఏడాది అతి ఉష్ణం వల్ల మన దేశం 18,100 కోట్ల పని గంటలు కోల్పోయింది. తద్వారా రూ. 13 లక్షల కోట్ల నష్టం వాటిల్లిందని లాన్సెట్ అంచనా వేసింది.

' మహిళలు ఎక్కువ క్లైమేట్ రిస్క్‌కు గురవుతుంటారు. గర్భస్రావాలు లేదా నెలలు నిండకుండానే ప్రసవించటం వంటి ఉపద్రవాలను ఎదుర్కొంటూ ఉంటారు.

' మన దేశంలో ఆదాయం కోసం పనిచేసే మహిళల్లో 92% మంది చిన్నా చితకా రోజువారీ పనులు చేసుకొని పొట్టపోసుకునేవారే.

' ప్రతికూల వాతావరణం వల్ల మహిళల సారథ్యంలోని కుటుంబాలు ఎక్కువగా ఆదాయాన్ని కోల్పోతున్నాయని ప్రపంచవ్యాప్త అధ్యయనాలు చెబుతున్నాయి. ఒక పరిమితికి మించి 1 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రత పెరిగితే మహిళ సారథ్యంలోని కుటుంబానికి 34% ఆదాయం తగ్గిపోతోందని ఐరాస ఆహార--వ్యవసాయ సంస్థ(ఎఫ్ఏఓ--2024) అంచనా.

' ఎండాకాలంలో 97% మంది అసంఘటిత రంగ మహిళా కార్మికుల ఆదాయం తగ్గిపోతోంది. వేడి వల్ల పని సామర్థ్యం తగ్గిపోవటంతో 20--25% రోజువారీ ఆదాయం తగ్గిపోతోందని సర్వే నివేదికలు చెబుతున్నాయి.

# రస్ లఫాన్.. ఇండియాకు కీలకం



45 శాతం ద్రవరూప సహజవాయువు దిగుమతి ఇక్కడి నుంచే

ఖతర్ పాలకుల దార్శనికతకు ప్రత్యక్ష రూపమే రస్ లఫాన్ సహజవాయు క్షేత్రం. వేల కోట్ల రూపాయల పెట్టుబడితో అత్యంత అధునాతన సాంకేతికతతో సృష్టించిన అతిపెద్ద సహజవాయు ప్రాసెసింగ్ కర్మాగారంగా 'రస్ లఫాన్ ఇండ్రస్టియల్ సిటీ' ప్రఖ్యాతిగాంచింది. ఖతార్, ఇరాన్ మధ్యలోని పర్షియన్ గల్ఫ్ సముద్రగర్భంలో సహజవాయు నిక్షేపాలను కనుగొనేందుకు 1996లో రస్ లఫాన్ ఇండ్రస్టియల్ సిటీని నిర్మించారు. వీళ్ల ప్రయత్నాలు ఎట్టకేలకు ఫలించాయి. 1970 దశకంలో అపార సహజవాయు నిక్షేపాలను ఇక్కడి సముద్రగర్భంలో కనుగొన్నారు. ఇరాన్‌తో కలిసి గ్యాస్‌క్షేత్రాన్ని అభివృద్ధిచేసి ఖతర్ తన వాటాగా నార్త్ ఫీల్డ్‌ను తీసుకుంది. దీనినే నార్త్ డోమ్ అని కూడా పిలుస్తారు. ప్రపంచ 20 శాతం ద్రవరూప సహజవాయు అవసరాలను రస్ లఫాన్ క్షేత్రమే తీరుస్తోంది. తమ ఆ్యదీనంలోని 900 ట్రిలియన్ల ఘనపు చదరపు అడుగుల (టీసీఎస్ఎఫ్) మేర సహజవాయువును రస్ లఫాన్ కాంప్లెక్స్ ద్వారా ఖతార్ ప్రాసెస్ చేసి విదేశాలకు ఎగుమతి చేస్తోంది. ఇక్కడే భారీ నౌకలను నిలిపేందుకు వీలుగా ప్రపంచంలోనే అతిపెద్ద కృత్రిమ నౌకాశ్రయాన్ని నిర్మించారు. దీంతో సీఎన్‌జీ కంటైనర్ షిప్‌లు నేరుగా ప్రాసెసింగ్ ప్లాంట్ల దాకా వచ్చి సరుకు నింపుకుని పయనమవుతాయి. ఇక్కడి నుంచి డజన్లకొద్దీ దేశాలకు ఎల్ఎన్‌జీ ఎగుమతి అవుతోంది. ఖతర్‌కు కాసుల వర్షం కురిపిస్తున్న ఈ నేచురల్ గ్యాస్ ఫీల్డ్ ప్రత్యక్షంగా భారత ద్రవరూప సహజవాయువు అవసరాలను తీరుస్తోంది. దోహా నగరానికి 80 కిలోమీటర్ల దూరంలోని ఈ పారిశ్రామిక నగరమే భారత 45 శాతం లిక్విడ్ నేచురల్ గ్యాస్ అవసరాలను తీరుస్తోంది. ఖతర్ ఆర్థికవ్యవస్థ పునాదులను పెకళించేందుకు ఇరాన్ చేస్తున్న ప్రయత్నాలు పరోక్షంగా భారత్‌కు కొత్త కష్టాలు తెచ్చిపెడుతున్నాయి.

### ఎరువులు, సీఎన్‌జీ, పీఎన్‌జీ అంతా ఇక్కడే..

భారత్‌లో దాదాపు 45 శాతం ఎరువుల తయారీ, కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ (సీఎన్‌జీ), పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) అవసరాలు తీరాలంటే రస్ లఫాన్ క్షేత్రం నుంచి ద్రవరూప సహజవాయువు రావాల్సిందే. భారత్‌లో 34 శాతం ఎరువుల తయారీతోపాటు వాహనాల్లో సీఎన్‌జీకి, గృహావసరాలు తీర్చే పీఎన్‌జీకి రస్ లఫాన్ నుంచి దిగుమతి చేసుకునే ద్రవరూప సహజవాయవునే ఉపయోగిస్తున్నారు. పరిశ్రమల్లో పెట్రోరసాయనాల తయారీకి సైతం ఇదే ఎల్ఎన్‌జీ అవసరం. కొంతమేర భారత విద్యుత్ అవసరాలనూ ఇదే గ్యాస్ తీరుస్తోంది. అమెరికా, ఆఫ్రికా దేశాల నుంచి పోలిస్తే భారత్ రస్ లఫాన్ క్షేత్రం నుంచి ఎల్ఎన్‌జీ దిగుమతి చేసుకోవడమే అత్యంత చవకైన వ్యవహారం. అందుకే భారత్ దీనిపైనే అధికంగా ఆధారపడుతోంది.

# గ్లామర్ లోకంలో డాక్టర్ శ్రీలీల!



తెలుగు నటి శ్రీలీల డ్యాన్స్‌లు, నటనతోనే కాదు. చదువు పట్ల తనకున్నఅంకితభావంతోనూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఒకవైపు స్టార్ హీరోలతో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంటూనే మరోవైపు ఎంబీబీఎస్ కోర్సును విజయవంతంగా పూర్తి చేయడం హీరోయిన్లలో అరుదైన విషయం. నటిగా కొనసాగుతూ డాక్టర్ర లాంటి పెద్ద చదువును పూర్తి చేయడం అంటే ఆషామాషీ కాదు. రెండు రంగాలపై ఎంతో ఫ్యాషన్ ఉంటే తప్ప సాధ్యం కాదు. మరి వీటిని శ్రీలీల ఎలా బ్యాలెన్స్ చేస్తుంది? అంటే సినిమా షూటింగులు - మెడికల్ చదువులను మేనేజ్ చేయడం ఎలా సాధ్యమని అడిగితే ఆసక్తికర సమాధానం చెప్పింది. దీనికి అచంచలమైన సంకల్పం ఓపిక ఎంతో అవసరం. ఒక్కోసారి పరిస్థితులు క్లిష్టంగా మారతాయి. ఏమీ అర్థం కానట్టు అనిపిస్తుంది. అలాంటప్పుడు సహనంతో నిరణజ్ఞాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎంత ఇష్టమున్నా? ఒకేసారి రెండింటిలో కొనసాగి ఇబ్బంది పడటం అవసరమా? అనిపిస్తుంది. కానీ మనసు ప్రశాంతంగా ఉంచుకుని నిర్ణయాలు తీసుకుంటే ఏదైనా సాధించొచ్చు అంటుంది. వైద్య వృత్తిపై ఉన్న ఇష్టం, ఆ సబ్జెక్టుపై ఉన్న మక్కువ తనను ముందుకు నడిపించాయంది. పని ఒత్తిడిలో కూడా మనసును ఒక విషయం నుండి మరొక విషయానికి మార్చుకోగలగడం తన విజయ రహస్యంగా తెలిపింది. శ్రీలీల మామ్ కు, తాతయ్యకు ఇచ్చిన మాట కోసం ఎంబీబీఎస్ పూర్తి చేయడానికి ఎంతో శ్రమించింది. షూటింగ్ బ్రేక్స్‌లో కారవాన్‌లో కూర్చుని చదువుకునేది. సెట్స్‌లో ఉన్నప్పుడు కూడా మెడికల్ పుస్తకాలను వెంట ఉంచుకో వడం అలవాటుగా మార్చుకుంది. ముంబైలోని డి.వై. పాటిల్ యూనివర్సిటీ నుండి ఇటీవల పట్టా పొందిన సమయంలో ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారంటే? ఆ డిగ్రీ వెనుక ఎంతటి కష్టం ఉందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా తన తల్లి స్పెషలైజేషన్ అయిన గైనకాలజీలో ఆమె మంచి మార్కులు సాధించడం విశేషం. శ్రీలీల తల్లి స్వర్ణలత వృత్తిరీత్యా గైనకాలజిస్ట్. తల్లిని చూస్తూ పెరగడం వల్లే తనకు కూడా వైద్య వృత్తిపై గౌరవం ఏర్పడిందని శ్రీలీల చెబుతుంది. స్టార్ హీరోయిన్‌గా ఎంత బిజీగా ఉన్నా? తన ప్రాథమిక బాధ్యత చదువేనని ఆమె ఎప్పుడూ నమ్ముతుంది. సినిమా సెట్స్‌లో లైట్ల వెలుతురులో గడుపుతూనే, రాత్రిపూట దీపం వెలుగులో మెడికల్ టెక్ట్స్ బుక్స్‌తో కుస్తీ పట్టడం ఆమె దైనందిన జీవితంలో భాగమైపోయింది. ఒకే సమయంలో రెండు విభిన్నమైన కష్టతరమైన రంగాల్లో రాణించడం అనేది నేటి యువతకు ఒక గొప్ప స్ఫూర్తి. నటనపై ఫ్యాషన్ ఉన్నా? విద్యను నిర్లక్ష్యం చేయకుండా రెండు లక్ష్యాలను చేరుకోవచ్చని శ్రీలీల నిరూపించింది. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని ఆమె ప్రస్థానం చూస్తే అర్థమవుతుంది. గ్లామర్ రంగంలో ఉన్నవారికి చదువు అబ్బదు అనే పాతకాలపు ఆలోచనలను శ్రీలీల పటాపంచలు చేసింది. కేవలం అందం మాత్రమే కాదు. మెదడుకు కూడా పదును పెట్టాలని నిరూపించింది. రోగులకు సేవ చేస్తూనే, మరోవైపు ప్రేక్షకులను అలరించనుంది.

# బన్నీ ఫ్యాన్స్‌కు టెస్ట్ టైమ్.. రాకా కోసం ఇంకా ఎంత వెయిట్?








ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ రాకా చుట్టూ తాజా బజ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. మొదట 2027 ఏప్రిల్‌లో రిలీజ్ కావాల్సిన ఈ సినిమా, ఇప్పుడు ఆ టైమ్‌లైన్‌ను మిస్ అయ్యే అవకాశాలున్నాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా రిలీజ్ డిసెంబర్ 2027 లేదా సంక్రాంతి 2028కు షిఫ్ట్ అయ్యే ఛాన్స్ ఉందని టాక్ వినిపిస్తోంది. భారీ అంచనాల మధ్య వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై రిలీజ్ వాయిదా వార్తలు ఫ్యాన్స్‌లో ఆసక్తితో పాటు కొంత ఆందోళనను కూడా పెంచుతున్నాయ్

2027 ఏప్రిల్ వరకు రాకా షెడ్యూల్స్ ఈ ఊహాగానాలకు కారణంగా మారింది ముంబై షూటింగ్ నుంచి బయటకు వచ్చిన ఓ చిన్న క్లూ. చిత్ర యూనిట్ ఉపయోగిస్తున్న ఐడెంటిటీ ట్యాగ్‌పై ఉన్న వివరాల ప్రకారం, షూటింగ్ షెడ్యూల్ ఏప్రిల్ 2027 వరకూ కొనసాగవచ్చని సంకేతాలు కనిపించాయి. సాధారణంగా పెద్ద సినిమాలకు లాంగ్ షెడ్యూల్స్ ఉండటం కొత్త విషయం కాదు. కానీ రాకా విషయంలో ఈ స్థాయి లాంగ్ షూటింగ్ ఎందుకు అవసరమైంది అన్న ప్రశ్న ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. డైరెక్టర్ అట్లీ తన స్టైల్‌కు తగ్గట్టుగా ప్రతి సీన్‌ను గ్రాండియర్‌గా ప్లాన్ చేస్తున్నారనే టాక్ ఉంది. రాకా

హాలీవుడ్ టెక్నీషియన్స్ కూడా ఇక ఈ ఆలస్యానికి మరో కీలక కారణంగా చెప్పబడుతున్నది భారీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్. ఈ సినిమా కోసం హాలీవుడ్‌కు చెందిన పలువురు టెక్నీషియన్స్ కూడా వర్క్ చేస్తున్నారు. ముఖ్యంగా విజువల్ ఎఫెక్ట్స్‌పై ఎక్కువ ఫోకస్ పెట్టిన ఈ సినిమా, పోస్ట్ ప్రొడక్షన్‌కే ఎనిమిది నెలల కంటే ఎక్కువ సమయం తీసుకునే అవకాశం ఉందని ట్రేడ్ అంచనాలు చెబుతున్నాయి. ఇదే నిజమైతే, రాకా విజువల్ పరంగా కొత్త బెంచ్‌మార్క్ సెట్ చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఫ్యాన్స్ మిక్స్డ్ రియాక్షన్స్ అయితే ఈ భారీ స్కేల్ ఒకవైపు హైప్‌ను పెంచుతుండగా, మరోవైపు వెయిటింగ్ టైమ్ కూడా పెరుగుతోంది. కాగా ఈ విషయంలో సోషల్ మీడియాలో ఫ్యాన్స్ రియాక్షన్ మిక్స్‌డ్‌గా ఉంది. మంచి క్వాలిటీ కోసం ఎంతైనా వెయిట్ చేస్తామని ఓ వర్గం చెబుతుండగా, ఇంకా ఎంత కాలం వెయిట్ చేయాలంటూ మరొక వర్గం ప్రశ్నిస్తోంది. అల్లు అర్జున్ ఫ్యాన్‌బేస్‌లో మాత్రం ఈ ప్రాజెక్ట్‌పై రోజురోజుకూ ఆసక్తి పెరుగుతూనే ఉంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న రాకా గ్లోబల్ మార్కెట్‌ను టార్గెట్ చేస్తోందని స్పష్టమవుతోంది. అందుకే మేకర్స్ రిలీజ్ టైమింగ్ విషయంలో కూడా జాగ్రత్తగా ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. సంక్రాంతి 2028 సీజన్‌ను టార్గెట్ చేస్తే, భారీ బాక్సాఫీస్ రన్ సాధించే అవకాశం ఉంటుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. అదే సమయంలో, ఇతర స్టార్ సినిమాలతో క్లాష్ ఎలా ఉంటుందన్నది కూడా ఆసక్తికర అంశంగా మారింది. మొత్తానికి, భారీ అంచనాలు, విస్తృతమైన నిర్మాణ ప్రక్రియ, హాలీవుడ్ స్థాయి టెక్నికల్ వర్క్ అన్నీ కలిపి రాకాను ఒక లాంగ్ గెస్టేషన్ ప్రాజెక్ట్‌గా మార్చుతున్నాయి.

# త్రిష కృష్ణన్ 100 కోట్ల సామ్రాజ్యం 25 ఏళ్ల సినీ ప్రస్థానంలో అరుదైన మైలురాయి!







దక్షిణాది సినీ పరిశ్రమలో -ఎవర్ గ్రీన్ క్వీన్-గా వెలుగొందుతున్న త్రిష కృష్ణన్ తన 25 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో కేవలం నటిగానే కాకుండా ఒక బ్రాండ్‌గా ఎదిగారు. ప్రస్తుతం త్రిష నికర ఆస్తి విలువ సుమారు 100 కోట్ల రూపాయలకు చేరుకోవడం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. 1999లో -జోడి- చిత్రంతో సహాయ నటిగా ప్రయాణం మొదలుపెట్టిన త్రిష.. నేటికీ అగ్ర కథానాయికగా కొనసాగుతూ తనకంటూ ఒక ప్రత్యేక సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు. ఒక నటిగా ఇన్ని దశాబ్దాల పాటు తన క్రేజ్‌ను కాపాడుకుంటూ ఆర్థికంగా ఇంతటి ఉన్నత స్థితికి చేరుకోవడం ఆమె పట్టుదలకు నిదర్శనం.

త్రిష ఆదాయ వనరులను పరిశీలిస్తే.. ఒక్కో సినిమాకు సుమారు 3 కోట్ల రూపాయల వరకు పారితోషికం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. -పొన్నియిన్ సెల్వన్- వంటి భారీ విజయాల తర్వాత డిమాండ్ మరింత పెరిగింది. సినిమాలతో పాటు కార్పొరేట్ సంస్థల ప్రకటనల ద్వారా కూడా ఆమె భారీగానే ఆర్జిస్తున్నారు. సుమారు రెండు దశాబ్దాలకు పైగా టాప్ బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ.. స్థిరమైన ఆదాయాన్ని గడించారు. ఈ సంపాదనను తెలివిగా వివిధ రంగాల్లో పెట్టుబడిగా మలిచారు. త్రిష ఆస్తిపాస్తుల్లో ప్రధానమైనవి హైదరాబాద్ - చెన్నైలలోని విలాసవంతమైన నివాసాలు. ముఖ్యంగా చెన్నైలోని ఆమె సొంత ఇల్లు అత్యంత ఖరీదైన ఇంటీరియర్స్‌తో సకల సౌకర్యాలతో కూడి ఉంది. దీని విలువ దాదాపు 10 కోట్ల రూపాయలకు పైగానే ఉంటుందని అంచనా. ఇవే కాకుండా.. రియల్ ఎస్టేట్ రంగంలో కూడా భారీగా పెట్టుబడులు ఉన్నాయి. పలు నగరాల్లో విలువైన భూములు - వాణిజ్య సముదాయాల్లో భాగస్వామ్యం ఉండటం త్రిష ఆర్థిక భవిష్యత్తుకు మరింత భరోసాగా నిలిచాయి. విలాసవంతమైన జీవనశైలికి మారుపేరైన త్రిషకు లగ్జరీ కార్లంటే ఎంతో ఇష్టం. గ్యారేజీలో బిఎండబ్ల్యూ, మెర్సిడెస్ బెంజ్, రేంజ్ రోవర్ వంటి ఖరీదైన కార్లు ఉన్నాయి. కేవలం భౌతిక సంపాదనే కాకుండా..జంతు సంరక్షణ .. పలు సేవా కార్యక్రమాల కోసం తన సంపాదనలో కొంత భాగాన్ని వెచ్చిస్తూ సమాజం విషయంలో తన బాధ్యతను చాటుకుంటున్నారు. త్రిష లైఫ్ స్టైల్ నేటి తరం యువ నటీమణులకు ఒక రోల్ మోడల్‌గా నిలుస్తోంది. వృత్తిపరమైన ఒడిదుడుకులు ఎదురైనా.. వ్యక్తిగత జీవితంలో ఎన్ని విమర్శలు వచ్చినా కుంగిపోకుండా తన కెరీర్‌ను విజయవంతంగా మలుచుకున్న త్రిష ప్రయాణం స్ఫూర్తిదాయకం. 40 ఏళ్ల వయసులోనూ కుర్ర హీరోయిన్లకు పోటీనిస్తూ..మరోవైపు వంద కోట్ల ఆస్తిని కూడబెట్టడం చూస్తుంటే.. త్రిష వృత్తి గతంగా చూపే అంకితభావానికి ప్రతిఫలం.

# పెయింటింగ్ చీరలో కాయాదు స్టన్నింగ్ లుక్స్







అస్సాం నుంచి వచ్చి సౌత్ ఇండియాను తన నటనతో పలుకరిస్తున్న యంగ్ బ్యూటీ కాయాదు లోహర్, తాజాగా షేర్ చేసిన ఫోటోలతో నెట్టింట మంటలు పుట్టిస్తోంది. షీర్ ఆర్గాంజా చీరలో, చేతితో గీసిన బొటానికల్ ప్రింట్స్ మెరుస్తుంటే, ఒక అందమైన పెయింటింగ్ లా కనిపిస్తున్న కాయాదును చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఒకవైపు గ్లామర్ ఒలికిస్తూనే, మరోవైపు నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న కాయదు లేటెస్ట్ లుక్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఆ వివరాలు చూద్దాం..

అస్సాం నుంచి వెండితెరకు.. కాయాదు జర్నీ: తేజ్‌పూర్ కు చెందిన కాయాదు లోహర్, తన అందం మరియు అభినయంతో చాలా తక్కువ సమయంలోనే మల్టీ లాంగ్వేజ్ యాక్ట్రెస్‌గా పేరు తెచ్చుకుంది. 2021లో 'ముగిల్ పేట' అనే కన్నడ సినిమాతో కెరీర్ ప్రారంభించిన ఈమె, ఆ తర్వాత మలయాళ, మరాఠీ చిత్రాల్లో నటించి మెప్పించింది. ముఖ్యంగా 2025లో విడుదలైన 'డ్రాగన్' అనే తమిళ సినిమా ఆమె కెరీర్‌ను మలుపు తిప్పింది. ఈ సినిమా తెచ్చిన గుర్తింపుతో ఇప్పుడు సౌత్ ఇండియన్ సినిమా అంతా కాయదు వైపు చూస్తోంది. హ్యాండ్ పెయింటెడ్ చీరలో అదిరిపోయే అందం: తాజాగా సోషల్ మీడియాలో కాయాదు పోస్ట్ చేసిన ఫోటోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.రంగు రంగులతో కూడిన హ్యాండ్ పెయింటెడ్ బొటానికల్ ప్రింట్స్ ఉన్న షీర్ ఆర్గాంజా చీరలో ఆమె ఎంతో హుందాగా కనిపిస్తోంది. దీనికి కాంబినేషన్‌గా సేజ్ గ్రీన్ కలర్ బ్లౌజ్ ధరించి, మోడ్రన్ అండ్ ట్రెడిషనల్ లుక్‌ను పర్ఫెక్ట్‌గా మేనేజ్ చేసింది. మినిమల్ మేకప్ మరియు సింపుల్ హెయిర్ స్టైల్‌తో కాయాదు నిజంగా ఒక అందమైన కావ్యంలా ఉందంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. తెలుగు సినిమాల్లో బిజీ - వరుస ప్రాజెక్టులు: తెలుగు ప్రేక్షకులకు 'అల్లూరి' సినిమాతో పరిచయమైన కాయాదు, ఇప్పుడు టాలీవుడ్‌లో కూడా బిజీ అవుతోంది. ఇటీవల విశ్వక్ సేన్ సరసన 'ఫంకీ' అనే కామెడీ మూవీ తో మన ముందుకు వచ్చింది.ఇక నేచురల్ స్టార్ నాని నటిస్తున్న 'ది పారడైజ్' లో కూడా ఒక కీలక పాత్ర పోషిస్తోంది. అంతేకాకుండా, మలయాళంలో టొవినో థామస్ సరసన 'పల్లిచట్టంబి' వంటి క్రేజీ మూవీ లో నటిస్తుంది. నటనకు ఆస్కారమున్న వైవిధ్యమైన పాత్రలను ఎంచుకోవడమే ఆమె సక్సెస్ సీక్రెట్ అనిపిస్తోంది.ఒకప్పుడు మోడలింగ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకున్న కాయదు, ఇప్పుడు సౌత్ ఇండియాలో బిజీయెస్ట్ నటిగా మారుతోంది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, ప్రతి సినిమాలో తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకుంటోంది. తాజాగా విడుదలైన ఫోటోలు చూస్తుంటే, ఆమె ఫ్యాషన్ సెన్స్ కూడా నెక్స్ట్ లెవల్‌లో ఉందని అర్థమవుతోంది. మరిన్ని వైవిధ్యమైన సినిమాలతో కాయదు బాక్సాఫీస్ వద్ద కూడా తన సత్తా చాటాలని ఆశిద్దాం.



# వృషకర్మ రిలీజ్ డేట్.. నాగచైతన్య అప్డేట్!

అక్కినేని అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మిస్టికల్ థ్రిల్లర్ 'వృషకర్మ' నుంచి అదిరిపోయే అప్డేట్ వచ్చేసింది. 'విరూపాక్ష' డైరెక్టర్ కార్తీక్ దండు దర్శకత్వంలో చైతన్య చేస్తున్న ఈ సినిమా టీజర్‌తోనే అందరినీ ఆశ్చర్యపరిచింది. తాజాగా ఈ సినిమా షూటింగ్ ఎంతవరకు వచ్చింది? ఎప్పుడు విడుదల కాబోతోంది? అనే విషయాలపై చైతన్య స్వయంగా క్లారిటీ ఇచ్చారు. సినిమా బడ్జెట్ నుంచి విలన్ వరకు అన్నీ ఆసక్తికరంగా ఉన్న ఈ ప్రాజెక్ట్ గురించిన మరిన్ని విశేషాలు చూద్దాం..

షూటింగ్ క్లైమాక్స్‌కు - చైతన్య ఖుషి: నాగచైతన్య తన కెరీర్‌లో ముందెన్నడూ చేయని ఒక విభిన్నమైన రోల్‌లో ఈ సినిమాలో కనిపించబోతున్నారు. తాజాగా మీడియా ఇంటరాక్షన్‌లో చైతూ మాట్లాడుతూ, సినిమా షూటింగ్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుందని వెల్లడించారు. ఇక ఇప్పటికే 85 శాతం చిత్రీకరణ పూర్తయిందని, కేవలం 15 శాతం పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. మిగిలిన ఆ కొద్ది భాగాన్ని కూడా చకచకా పూర్తి చేసి, ఈ ఏడాది ద్వితీయార్థంలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. అవుట్‌పుట్ చూశాక చైతన్య ఎంతో కాన్ఫిడెంట్‌గా ఉండటం విశేషం.

చైతూ కెరీర్‌లోనే భారీ బడ్జెట్: ఈ సినిమాను నిర్మాత బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ ఏకంగా 120 కోట్ల రూపాయల భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. నాగచైతన్య మార్కెట్ దృష్ట్యా ఇది చాలా పెద్ద రిస్క్ అయినప్పటికీ, కథ మీద ఉన్న నమ్మకంతో మేకర్స్ ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ఇక ఈ ప్యాన్-ఇండియా చిత్రానికి సుకుమార్ రైటింగ్స్ కూడా సహకారం అందిస్తుండటం సినిమాపై క్రేజ్‌ను డబుల్ చేసింది. 'వృషకర్మ'లో విజువల్స్ మరియు మిస్టరీ ఎలిమెంట్స్ హాలీవుడ్ స్థాయిలో ఉంటాయని ఇండస్ట్రీ వర్గాలు గుసగుసలాడుతున్నాయి.

క్రేజీ కాస్టింగ్ - మీనాక్షి చౌదరి, స్పర్ష్ శ్రీవాస్తవ: సినిమాలో నాగచైతన్యకు జోడీగా టాలెంటెడ్ బ్యూటీ మీనాక్షి చౌదరి నటిస్తోంది. అయితే ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవబోతున్నది ఎవరంటే లాపతా లేడీస్ చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన స్పర్ష్ శ్రీవాస్తవ. ఈ సినిమాలో ఆయన విలన్ ఒక పవర్‌ఫుల్ రోల్‌లో మెరవబోతున్నారు. హీరో, విలన్ మధ్య జరిగే మైండ్ గేమ్స్ మరియు యాక్షన్ సీక్వెన్స్‌లు ఆడియన్స్‌ను థ్రిల్ చేస్తాయని తెలుస్తోంది. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం ఈ మిస్టికల్ అడ్వెంచర్‌కు ప్రాణం పోయనుంది.

అక్కినేని ఫ్యాన్స్‌కు పండగే.. చివరగా, 'వృషకర్మ' సినిమాతో నాగచైతన్య తన బాక్సాఫీస్ సత్తా చాటుతారని ఫ్యాన్స్ గట్టిగా నమ్ముతున్నారు. కార్తీక్ దండు 'విరూపాక్ష'తో ఎలాగైతే థ్రిల్ చేశారో, అంతకు మించి ఈ సినిమాలో మ్యాజిక్ ఉండబోతోందని సమాచారం. ఇక షూటింగ్ పూర్తయిన వెంటనే గ్రాండ్ లెవల్‌లో ప్రమోషన్స్ ప్రారంభించి, విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనున్నారు. 120 కోట్ల భారీ బడ్జెట్, మిస్టికల్ కథాంశం వెరసి ఈ ఏడాది బాక్సాఫీస్ వద్ద చైతన్యకు ఒక సాలిడ్ హిట్ దక్కుతుందని ఆశిద్దాం.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001.
APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.